WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
ఆదివారం, 15 జూన్ 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 167
పేజీలు: 08 | వెల: రూ.2:00




## రూ.3వేలకే ఫాస్టాగ్ పాస్

- ఏడాదంతా 200 ట్రిప్పుల రాకపోకలు
- హైవే ప్రయాణం మరింత సులభతరం
- కీలక నిర్ణయం దిశగా కేంద్ర సర్కారు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన

న్యూఢిల్లీ,జూన్ 18(సాక్ష్యం): వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. తరచూ టోల్ రోడ్డు వారే వాడికి అదిరిపోయే ప్లాన్ తీసుకొచ్చింది. జాతీయ

మిగతా 2 లో..



## కేంద్రమంత్రి ఖట్టర్‌తో కిషన్ రెడ్డి భేటీ

మెట్రో విస్తరణ తదితర అంశాలపై చర్చ

న్యూఢిల్లీ,జూన్18(సాక్ష్యం): కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో శ్రమ్ శక్తి భవన్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ

మిగతా 2 లో..

గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 3 వేల టీఎంసీల అంశం అక్కడి నుంచే మొదలైందని.. నాటి తెలుగు రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, జగన్ కలిసి రాయలసీమకు గోదావరి నీళ్లు తరలిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. బనకచర్లకు అప్పుడే అంకురార్పణ జరిగింది తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై 3 రకాలుగా ముందుకు సాగుతున్నామని..ప్రధాని సహా కేంద్రమంత్రులను కలిసి ఈ ప్రాజెక్టుపై అభ్యంతరాలు చెబుతామన్నారు. కిషన్‌రెడ్డి కూడా తమతో కలిసి రావాలని సీఎం రేవంత్ అన్నారు. ఈ పొలిటికల్ ఫైట్ లో న్యాయం జరగకపోతే లీగల్ ఫైట్ చేద్దామని సీఎం అన్నారు. ఈ విషయంలో నేతలు రాజకీయాలకతీతంగా పోరాలడాలన్నారు.

# రాజీపడేది లేదు

## బనకచర్లపై అవసరమైతే సుప్రీంకు వెళతాం

- రాష్ట్రప్రయోజనాలు కాపాడడంలో రాజీపడం
- గోదావరి- బనకచర్లను వ్యతిరేకిస్తూ కేంద్రాని తీర్మానం
- అఖిలపక్ష భేటీ తరువాత మీడియాతో సీఎం రేవంత్
- బనకచర్లతో తెలంగాణకు అన్యాం
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి
- ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు
- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సీఎం



హైదరాబాద్,జూన్18(సాక్ష్యం): జగన్‌తో మిలాఖత్ అయిన తరవాతనే ఆనాటి సిఎం కెసిఆర్ గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించటంపై చర్చించు కున్నారని అన్నారు. . గోదావరి- బనకచర్ల ప్రాజెక్టుకు ఆనాడే అంకురార్పణ జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంపై అఖిలపక్ష ఎంపీలతో సమావేశం అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకునేందకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. గోదావరి-బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించాం. అన్ని పార్టీలను కలుపుకొని పోరాడుతాం అని వివరించారు. నిజానికి రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు నమస్తే తెలంగాణలో రాశారని సీఎం తెలిపారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. బనకచర్ల వ్యవహారంపై

మిగతా 2 లో..

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

- జీఎస్‌ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్
- డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
- తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

హైదరాబాద్,జూన్ 18(సాక్ష్యం): ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్‌ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల

మిగతా 2 లో..

### దౌత్యవేత్తల పునర్ నియామకానికి

# గ్రీన్ సిగ్నల్

- భారత్- కెనడా మధ్య ఏకాభిప్రాయం
- కెనడా ప్రధాని మార్క్ కార్నీతో నరేంద్ర మోదీ భేటీ
- భారత్-పాక్ ఒప్పందంలో అమెరికా ప్రమేయం లేదు
- ట్రంప్‌తో ఫోన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- భారత్‌లో పర్యటించాలని ట్రంప్ కు ఆహ్వానం
- ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండకూడదు
- ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు
- జీ7 అవుట్ రీచ్ సదస్సులో ప్రసంగించిన ప్రధాని

న్యూఢిల్లీ,జూన్ 18(సాక్ష్యం): దౌత్యవేత్తల పునర్ నియామకంపై భారత్- కెనడా మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. జీ7 సదస్సులో పాల్గొనేందుకు కెనడాకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆ దేశ ప్రధాని మార్క్ కార్నీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. అందులో భాగంగానే ఈ దౌత్యవేత్తల పునర్ నియామకంపై ఏకాభిప్రాయం కుదిరింది.

మిగతా 3 లో..



## రైతుభరోసాపై మాట్లాడే అర్హత లేదు

- బిఆర్ఎస్ నాయకులకు మంత్రి తుమ్మల కౌంటర్
- వరుసగా నాలుగోరోజు రైతు ఖాతాల్లో నగదు జమ

హైదరాబాద్,జూన్18(సాక్ష్యం): రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా

మిగతా 2 లో..

# కోలుకోలేని దెబ్బకొడతాం

- లొంగిపోయే ప్రసక్తే లేదు
- మితిమీరితే ట్రంప్‌కూ ఇదే గతి
- ఖొమేనీ వీడియో సందేశం
- ఇజ్రాయెల్ మరోసారి దాడి
- ఇరాన్ న్యూక్లియర్ సైట్లు ధ్వంసం
- క్షిపణులతో ఇజ్రాయెల్ భీకర దాడులు
- ఖాళీ అవుతున్న టెహ్రాన్ నగరం



టెహ్రాన్,జూన్18(సాక్ష్యం): ఇరాన్ అణు కార్యక్రమం కోసం సెంట్రీఫ్యూజ్‌లోని కీలక భాగాలను తయారు చేస్తున్న రెండు ప్రదేశాలపై బుధవారం ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్ శివార్లలో ఉండే కరజ్ నగరంలోని రెండు భవనాలపై ఇజ్రాయెల్ వాయుసేన బాంబుల వర్షాన్ని కురిపించింది. దీంతో ఆ రెండు భవనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈవివరాలను ధ్రువీకరిస్తూ 'అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ' 'ఎక్స్' వేదికగా బుధవారం ఒక పోస్ట్ చేసింది."కరజ్ సిటీలోని టెసా కరజ్ వర్క్‌షాప్, టెహ్రాన్ రీసెర్చ్ సెంటర్‌లపై ఇజ్రాయెల్ దాడి చేసిందని మేం గుర్తించాం. జాయింట్ కాంప్రెహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్(లో భాగంగా గతంలో ఈ రెండు కేంద్రాలను

మిగతా 3 లో..

## మావోలకు మరో ఎదురుదెబ్బ

- రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి
- మృతుల్లో అరుణ, గాజర్ల రవి, అంజు!
- రవిపై 25 లక్ష రివార్డు ప్రకటించిన ప్రభుత్వం



రంపచోడవరం,జూన్ 18(సాక్ష్యం): మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతిచెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన

మిగతా 2 లో..

## సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

కేసీఆర్ అధ్యక్షతన త్వరలో బీఆర్ఎస్ నేతల భేటీ
తెలంగాణ రైతాంగం పక్షాన పోరాటానికి సిద్ధం

హైదరాబాద్,జూన్18(సాక్ష్యం): బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నారు. ఇక రైతుల పక్షాన మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ వైఖరికి వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న

మిగతా 3 లో..

# సిట్ వేగంగా దర్యాప్తు

- ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు
- 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్
- విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు
- సిట్ కార్యాలయానికి ట్యాపింగ్ బాధితులు
- ఫిర్యాదులు చేస్తున్న పలువురు వ్యక్తులు



హైదరాబాద్,జూన్18(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని

మిగతా 3 లో..

## మరోమారు ఢిల్లీ పర్యటనకు సిఎం రేవంత్

నేడు ఇంగ్లండ్ మాజీ పిఎం టోనీ బ్లెయిర్‌తో భేటీ

హైదరాబాద్,జూన్18(సాక్ష్యం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. గురువారం ఢిల్లీలో ఇంగ్లండ్ మాజీ ప్రధాని టోనీ బ్లేయర్ తో రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి కీలక భేటీలో పాల్గొంటారని సమాచారం. అలాగే ఏఐసీసీ పెద్దలను కలిసి పెండింగ్ పదవులు, నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చించే అవకాశం ఉ న్నట్లు తెలియవచ్చింది. గురు, శు క్రవారాలు రెండు రోజులపాటు ఢిల్లీలోనే ఉండనున్నట్టు తెలియవచ్చింది. అలాగే పార్టీ అధిష్టానాన్ని, పలువురు కేంద్ర మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2 లో..

### గోదావరి వృధా జలాలను

# వాడుకోవాల్సిందే

- ఆనాడు కేసీఆర్ అభిప్రాయం కూడా ఇదే
- బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు
- బిసి రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్,జూన్18(సాక్ష్యం): తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. 'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించేందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై

మిగతా 3 లో..

# సంపాదకీయం

## ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమువుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటుందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

## రైతుభరోసాపై మాట్లాడే అర్హత లేదు



మొదటిపేజీ తరువాయి..

రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. కానీ తాము ప్రకటించిన మేరకు నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలకు పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తుమ్మల అన్నారు. రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు బుధవారం 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్పటికీ క్షమించదు'అని మంత్రి తుమ్మల అన్నారు.

# రాజీపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించినట్లు చెప్పారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధారమని, ఈ ప్రభుత్వానికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొన్నారు. '2192016న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఒప్పుకొని సంతకం చేశారు. ఆనాడు కేసీఆర్ చేసిన సంతకం ఇవాళ తెలంగాణకు ప్రతిబంధకంగా మారింది' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న భారాస ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభ్యంతరం తెలిపారు. ఆనాడు కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి–బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రిబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు.



నిర్వహించింది. ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తోందని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారు. 3వేల టీఎంసీలు వృథాగా పోతున్నాయని మొదట మాట్లాడింది కేసీఆరే. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా దస్త్రాల రూపంలో ఉంది. రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని ఆనాడు తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారు. తెలంగాణకు కృష్ణాలో 299 టీఎంసీలు సరిపోతాయని ఆనాడు కేసీఆర్ తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని కేసీఆర్ మాట్లాడారని వివరణ ఇచ్చారు. కృష్ణానదిని కలుపుతూ గోదావరి జలాలు తీసుకెళ్తే అభ్యంతరం లేదని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. సమావేశం పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో జరుగుతోందన్నారు. బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం–బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు.

యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా–పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

## మావోలకు మరో ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25లక్షలు, అరుణపై రూ.20లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు. ఉత్తరాంధ్రలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా వెలిశాలకు చెందిన గాజర్ల రవి మృతి చెందాడు. ఈ ఘటనతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. గాజర్ల రవి మృతి చెందడంతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు శోకసంద్రంలో మునిగారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. పెత్తందార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా తాడిత, పీడిత, బలహీన వర్గాల కోసం పోరుబాట ఎంచుకున్న వారిలో వెలిశాలలోని గాజర్ల కుటుంబం ఒకటి. కుటుంబంలోని అందరు కూడా అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమం వైపు అడుగులు వేశారు. గాజర్ల కుటుంబంలోని నలుగురు సోదరుల్లో ముగ్గురు అజ్ఞాతంలోకి వెళ్లారు. పెద్దవాడైన సమ్మయ్య సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ చేసి హన్మకొండలో స్థిరపడ్డారు. ఆయనపై కూడా మావోయిస్ట్ సానుభూతిపరుడిగా ముద్రవేయడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మిగతా ముగ్గురు అప్పటి పీపుల్స్ వార్ ఉద్యమంలో చేరి అజ్ఞాతంలోకి వెళ్ళారు. వీరిలో గాజర్ల సారయ్య అలియాస్ ఆజాద్.. 35 ఏళ్లకు పైగా మావోయిస్ట్ పార్టీలో పనిచేసి బుధవారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. మరో సోదరుడు గాజర్ల అశోక్ అలియాస్ ఐతు కూడా అజ్ఞాతంలోనే ఉండి అనారోగ్య కారణాలతో జనజీవన స్రవంతిలో కలిశారు. పోరుబాట వీడి కొంతకాలం పాటు మీడియాలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పరకాల నియోజకవర్గం నుంచి టికెట్ కోసం ప్రయత్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అజ్ఞాతంలోనే ఉన్న మరొకరే గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్. నాలుగు దశాబ్దాల్లో అంచెలంచెలుగా కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. గాజర్ల రవి అలియాస్ గణేశ్ అలియాస్ ఉదయ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 అక్టోబర్‌లో జరిపిన శాంతి చర్చల్లో మావోయిస్టు పార్టీ తరఫున ప్రతినిధిగా గాజర్ల రవి అలియాస్ గణేశ్ ఉన్నారు. ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి హోదాలో శాంతి చర్చల్లో పాల్గొన్నారు. శాంతి చర్చల ఎజెండాను తయారు చేయడంలో కామ్రేడ్ గాజర్ల రవి కీలక పాత్ర పోషించారు. ఎన్కౌంటర్ లో మృతిచెందిన గాజర్ల రవి అలియాస్ గణేశ్ పై 25 లక్షల రివార్డ్ ఉన్నది. పార్టీలో వివిధ హోదాల్లో పనిచేస్తూ కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు.

## రూ.3వేలకే ఫాస్టాగ్ పాస్

మొదటిపేజీ తరువాయి..

రహదారులపై టోల్ కలెక్షన్ విధానంలో మరో కొత్త విధానం అందుబాటులోకి రానుంది. ఫాస్ట్ ట్యాగ్‌పై కేంద్ర రోడ్లు రహదారుల శాఖ మంత్రి కీలక ప్రకటన చేశారు. ఏడాదికి ఒకసారి రిచార్జ్ చేసుకుని యాక్టివేషన్ తేదీ నుంచి ఏడాది వరకు లేదా 200 ట్రిప్పులు వరకు తిరిగే వెసులుబాటు తీసుకువస్తున్నట్లు ప్రకటించారు. ఏడాదికి రూ.3 వేలు చెల్లిస్తే దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పిస్తూ కొత్త విధానం తీసుకువచ్చింది కేంద్రం. ఈ ఏడాది ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు.

దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు గడ్కరీ తెలిపారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహన దారులు ఈ వార్షిక పాస్ వినియోగించుకోవచ్చు. కార్లు, జీపులు, వ్యాన్లు వంటి వాణిజ్యేతర ప్రైవేట్ వాహనాల కోసం ఈ పాస్ ప్రత్యేకంగా రూపొందించారు. భారత టోల్ వ్యవస్థలో అవినీతికి తావులేకుండా డిజిటల్ రూపంలో టోల్ టాక్స్ కలెక్ట్ చేసేందుకు ఫాస్ట్ ట్యాగ్‌ను కేంద్రం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ వార్షిక పాస్ దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై సజావుగా, ఖర్చుతో కూడుకున్న ప్రయాణాన్ని అనుమతిస్తుంది. వార్షిక పాస్ యాక్టివేషన్, రెన్యూవల్ కోసం ప్రత్యేక లింక్ త్వరలో రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌లో అలాగే అధికారిక వెబ్‌సైట్‌లలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ విధానం 60 కి.మీ పరిధిలో ఉన్న టోల్ ప్లాజాల గురించి దీర్ఘకాలికంగా వాహనదారులకు ఉన్న సమస్యలను పరిష్కరిస్తుంది. ఒకేసారి రీఛార్జ్ ద్వారా టోల్ చెల్లింపులను సులభతరం చేస్తుంది. వేచి ఉండే సమయాన్ని తగ్గించడం, రద్దీని తగ్గించడం టోల్ ప్లాజాల వద్ద వివాదాలను తగ్గించడం ద్వారా, లక్షలాది మంది ప్రైవేట్ వాహన వాహనదారులు వేగవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా వార్షిక పాస్ ఉపయోగపడనుంది. మరి ఇంకేందుకు ఆలస్యం ఎక్కువగా టోల్ రోడ్లలను వినియోగించే వారు ఈ ప్లాన్ తీసుకోండి.

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో కిషన్ రెడ్డి భేటీ


మొదటిపేజీ తరువాయి..

అభివృద్ధి కార్యక్రమాల స్థితి గురించి చర్చించారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అంశంపై చర్చ జరిగింది. మెట్రో ఫేజ్-2 కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ ఇటీవలే అందిందని ఖట్టర్ తెలిపారు. ఈ డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈ డీపీఆర్ రూపొందించి ఉంటారని ఖట్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.

## మరోమారు ఢిల్లీ పర్యటనకు సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

కలుస్తారు. టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ) అనే ఎన్‌జీవోను నడిపిస్తున్నారు. ఇది అనేక దేశాల్లో పనిచేస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి తన భేటీలో టోనీ÷–లబెయిర్‌తో పలు విషయాలపై చర్చించనున్నట్లు సమాచారం. కాగా ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూడా టోనీ÷–లబెయిర్‌తో సమావేశమవుతారని తెలియవచ్చింది.రేవంత్‌రెడ్డి తెలంగాణ



ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఏడాదిన్నరలో చాలా సార్లు ఢిల్లీ పర్యటనకు వెళ్ళివచ్చారు. వివిధ సందర్భాల్లో అధిష్టానం పెద్దల్ని కలిసి మంతనాలు జరిపారు. కాగా ఈ మధ్య తాజాగా ఢిల్లీ వెళ్ళి వచ్చాక రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని ఆయనను దగ్గరగా గమనిస్తున్నారు అంటున్నారు. ఇంకా చెప్పాలంటే.. కొత్త బలం వచ్చినట్టుందని, కాన్ఫిడెన్స్ లెవల్స్ కూడా పెరిగాయని చెప్పుకుంటున్నారు. గడిచిన 18 నెలలుగా.. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో ఎవరేం చేసినా.. ఏం మాట్లాడినా చూసీ చూడనట్టే సీఎం ఉన్నారు. కేబినెట్ మంత్రుల మీద రకరకాల ఆరోపణలు వచ్చినా.. అంత సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించడంలేదు. కానీ, ఇప్పుడు ఆయన వైఖరి చూస్తుంటే.. అదంతా గతం. ఇక మీదట అలాంటివేవీ నడవవ్ అన్నట్టుగా ఉందని అనుకుంటున్నారు.

## సిట్ వేగంగా దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి..

బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు. తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో దర్యాప్తును సిట్ వేగవంతం చేసింది. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితులకు సిట్ అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో వాంగ్మూలం ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి ఫోన్ ట్యాపింగ్ బాధితులు క్యూ కడుతున్నారు. బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సేకరిస్తోంది సిట్. ఇందులో భాగంగా ఈరోజు (బుధవారం) టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చేందుకు సిట్ కార్యాలయానికి వచ్చారు. సిట్ అధికారుల నుంచి తన ఫోన్ ట్యాప్ అయినట్టు సమాచారం వచ్చిందని జైపాల్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. జైపాల్ నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనుంది సిట్. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్కరోజే 600 మంది ఫోన్లు ఒకేసారి ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో ఫోన్లు ట్యాప్ అయిన వారిని బాధితులుగా గుర్తించి వారికి సమాచారం ఇస్తున్నారు సిట్ అధికారులు. ఈకేసులో సాక్షులుగా వారిచ్చే వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నారు. ఈ క్రమంలో గత మూడు రోజులుగా పెద్ద మొత్తంలో బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసినట్లు తెలుస్తోంది. ఈరోజు కూడా మరికొంత మంది బాధితులు సిట్ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలాన్ని ఇస్తున్నారు.

## గోదావరి వృథా జలాలను వాడుకోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. కేసీఆర్ గోదావరి నీళ్లు సముద్రంలో వృథాగా పోకుండా వాడుకలోకి తేవాలని మాత్రమే అన్నాడు. కానీ, నదుల అనుసంధానం అంశానికి ఎప్పుడూ ఓకే చెప్పలేదు అని ఆమె వివరణ



ఇచ్చారు. ఏపీ కోసం చంద్రబాబు పోరాటం చేస్తున్నారని చెబుతున్నారు. అలా అయితే మన సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న లాలూచీ ఏమిటి? అని ప్రశ్నించారు. నల్లమల టైగర్ అంటూ కాదు, పని చేసి చూపించండి 'రేవంత్ రెడ్డి నల్లమల టైగర్ అంటూ చెప్పుకుంటున్నారు. అది నిజమే అయితే బొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి. లేదంటే, మీరు కేవలం పేపర్ పులి అని ప్రజలకు తేటతెల్లం అవుతుంది,' అంటూ సెటైర్లు వేశారు. 'ఢిల్లీకి హాఫ్ సెంచరీ కొడుతున్నారు కానీ బీసీల కోసం అడగడంలేదు. బీసీ బిల్లు గురించి మోదీని అడగాలి,' అని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయం హక్కులు లభించేలా కేంద్రం వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, జులై 17న రైలు రోకో నిర్వహిస్తామని ప్రకటించారు. ఢిల్లీకి వెళుతున్న సీఎం.. బీసీ బిల్లు పట్టుకుని తిరిగి హైదరాబాద్‌కు రావాలి అంటూ హెచ్చరించారు.

## దౌత్యవేత్తల పునర్ నియామకానికి గ్రీన్ సిగ్నల్




మొదటిపేజీ తరువాయి..

దీంతో గత రెండేళ్లుగా పతనమవుతూ వస్తున్న ఇరుదేశాల సంబంధాలు బలోపేతయమయ్యే అవకాశం ఉంది. ఇరుదేశాల పౌరులు, వ్యాపారాలకు సాధారణ సేవలను పునరుద్ధరించే లక్ష్యంతో కొత్త హై కమిషనర్లను నియమించడానికి అంగీకరించినట్లు కెనడా ప్రధాని మార్క్ కార్నీ తెలిపారు. ఈ సమావేశం ముఖ్యమైనదని భావిస్తున్నానని అన్నారు. జీ7 అధ్యక్షుడిగా ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం సంతోషంగా ఉందని చెప్పారు. ఇక జీ7 ఎజెండాలోని ముఖ్య అంశాలైన అంతర్జాతీయ నేరాలు, అణచివేత, భద్రత గురించి ప్రధాని మార్క్ కార్నీ ప్రస్తావించారు. రాజకీయ ఉద్రిక్తతల కారణంగా భారత్-కెనడా సంబంధాలు దెబ్బతిన్నప్పటికీ టెక్నాలజీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఆహార భద్రత, కీలకమైన ఖనిజాల్లో సహకారం పెంచుకోవడంపై చర్చలు జరిగాయి. జీ7 సందర్భంగా కెనడా, భారత్ ప్రధానుల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సమావేశం జరిగిందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఓ ప్రకటనను విడుదల చేశారు. 'ఈ భేటీలో ఇరుదేశాల భాగస్వామ్య విలువలు, ప్రజాస్వామ్యం, న్యాయపాలన వంటి అంశాలపై చర్చించారు. ఇరుదేశాల మధ్య బలోపేతమైన చర్యలకు అడుగులు పడ్డాయి. అందులో మొదటిది హై కమిషనర్ల పునర్ నియామకం' అని ప్రకటనలో ఉంది. 2023లో ఖలిస్థానీ అనుకూలవాది నిజ్జర్ హత్య వెనక భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందంటూ కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపణలు చేశారు. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలోనే కెనడా-భారత్ రాయబారులను వెనక్కి పిలిపించారు. కెనడాలో ఉగ్రవాదం, భారత్ వ్యతిరేక కార్యకలాపాలపై భారత్ పదేపదే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. అలాంటి శక్తులపై చర్యలు తీసుకోవాలని కెనడా అధికారులను కోరుతోంది. కాగా భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా ప్రమేయం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టంగా చెప్పినట్లు కేంద్ర విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. ట్రంప్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ లో మాట్లాడినట్లు వెల్లడించారు. 'జీ7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరగాల్సి ఉంది. అయితే, ట్రంప్ ముందుగానే వెళ్లిపోవడం వల్ల ఆ సమావేశం జరగలేదు. అనంతరం ఇరు దేశాధినేతలు 35 నిమిషాల పాటు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి ట్రంప్‌నకు మోదీ వివరించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి జరిగినప్పుడు మోదీ ఫోన్ చేశారు. ఆ తర్వాత మళ్లీ మాట్లాడుకోవడం ఇప్పుడే. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్-అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం గురించి ఎలాంటి చర్చలు జరగలేదు. అలాగే భారత్-పాకిస్థాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వానికి అంశాలపై చర్చలు కూడా జరగలేదు. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్-పాక్ మధ్య డీజీపీ స్థాయి చర్చలు మాత్రమే జరిగాయి. పాక్ అభ్యర్థన మేరకే ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేశాం. ఇప్పటి వరకు భారత్ ఇతరుల మధ్యవర్తిత్వాన్ని అనుమతించలేదని, ఇక ముందు కూడా అలా జరగదని ట్రంప్‌నకు మోదీ స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత్‌లో పూర్తి రాజకీయ ఏకాభిప్రాయం మాత్రమే ఉంటుంది తెలిపారు' అని మిస్రీ వెల్లడించారు. భారత్‌లో జరిగే క్వాడ్ తదుపరి సమావేశం కోసం ట్రంప్‌ను మోదీ ఆహ్వానించినట్లు మిస్రీ వెల్లడించారు. మోదీ ఆహ్వానాన్ని అంగీకరించిన ట్రంప్, భారత్‌లో పర్యటించేందుకు ఆసక్తి చూపించారని అన్నారు. ఇక కెనడా నుంచి తిరిగివెళ్తుండగా అమెరికా రావాలని మోదీని ట్రంప్ ఆహ్వానించినట్లు మిస్రీ పేర్కొన్నారు. అయితే, ముందస్తు షెడ్యూల్ కారణంగా తాను రాలేనని భారత ప్రధాని వివరించినట్లు తెలిపారు. త్వరలోనే ద్వైపాక్షికంగా భేటీ కావాలని ఇరు దేశాధినేతలు నిర్ణయించినట్లు చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి, మద్దతిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై అంతర్జాతీయ స్థాయిలో చర్యలు ఉండాలని జీ7 నేతలకు సూచించారు. కెనడాలో జరిగిన జీ7 అవుట్ రీచ్ సదస్సులో ప్రసంగించిన ప్రధాని ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండకూడదని తేల్చిచెప్పారు. పహల్గాం ఉగ్ర దాడి మానవత్వంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. పహల్గాం ఉగ్రదాడి భారతీయుల గౌరవం, గుర్తింపుపై జరిగిన దాడిగా ఆయన పేర్కొన్నారు. మానవత్వానికి ఉగ్రవాదం శత్రువన్న ఆయన ప్రపంచ శాంతి, సుస్థిరత కోసం భారత్ విధానాలు, ఆలోచనలు స్పష్టంగా ఉన్నాయని వివరించారు. ఎవరైనా ఉగ్రవాదానికి మద్దతు ఇస్తే మూల్యం చెల్లించక తప్పదని ప్రధాని స్పష్టంచేశారు. కొన్నిదేశాలు ఓవైపు ఉగ్రవాదాన్ని ఖండిస్తూనే మరోవైపు మద్దతు ఇస్తున్నాయని ఆక్షేపించారు. ఈ మేరకు జీ7 సదస్సులో ప్రధాని చేసిన ప్రసంగం వివరాలను భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## సాగునీటి ప్రాజెక్టులపై ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు. -హష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపధ్యంలో తదుపరి కార్యాచరణ పై చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా



ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు. ఈ క్రమంలో కేసీఆర్ అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం జరగనుంది. రైతుల కొరకు ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని నిర్ణయించారు. కాగా.. జూన్ 15న మాజీ మంత్రి హరీష్‌రావు, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ రాసిన విషయం తెలిసిందే. గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అలాంటి వేళ.. తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదివారం లేఖ రాశారు. గోదావరి - బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ కారణంగా గోదావరి జలాల్లో తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన 200 టీఎంసీల గోదావరి నీటిని బనకచర్ల వరకు తరలించేందుకు మూడు దశల్లో ప్రాజెక్ట్ డిజైన్, కేంద్రానికి పీఎఫ్ఆర్ సమర్పించడం.. తెలంగాణ నీటి హక్కులను కాలరాయడమేనని ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్ రావు ఆ లేఖలో స్పష్టం చేశారు.

## పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు

### విద్యార్థుల తరలింపునకు చర్యలు
### ఆపరేషన్ సింధు పేరుతో కార్యక్రమం

న్యూఢిల్లీ,జూన్18): ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్రతరమవుతుండటంతో ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని తరలించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆపరేషన్ ప్రారంభించింది. దీనికి 'ఆపరేషన్ సింధు' అని నామకరణం చేసినట్లు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపిస్తున్న వేళ.. ఉత్తర ఇరాన్ నుంచి జూన్ 17న ఆర్మేనియాకు చేరుకున్న 110 మంది విద్యార్థులను భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేసింది. వీరంతా ఆర్మేనియా రాజధాని యెరవాన్ నుంచి ప్రత్యేక విమానంలో భారత్‌కు బయల్దేరారు. జూన్ 19న తెల్లవారు జామున న్యూఢిల్లీకి చేరుకోనున్నారు. విదేశాల్లో ఉన్న తన పౌరుల భద్రతకు భారత్ అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని కేంద్ర విదేశాంగ శాఖ అధికారి ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ తెలిపారు. ఇజ్రాయెల్ దాడులతో



టెహ్రాన్ నగరం దద్దరిల్లుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి భారత ఎంబసీ ఇప్పటికే ప్రత్యేక అడ్వైజరీని జారీ చేసింది. తక్షణమే ఆ నగరాన్ని వీడాలని కోరింది. టెహ్రాన్ వెలుపల సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని భారతీయులకు సూచించింది. ఇప్పటివరకు భారత ఎంబసీని సంప్రదించని భారతీయులు వెంటనే దౌత్యాధికారులతో కాంటాక్ట్ అవ్వాలని కోరిన విషయం తెలిసిందే. ఇరాన్-ఇజ్రాయెల్ పరస్పర దాడుల నేపథ్యంలో ఆ రెండు దేశాలు, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉంటున్న తెలంగాణవాసులకు సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం దిల్లీలోని తెలంగాణ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ప్రారంభించింది. ఇప్పటివరకూ రాష్ట్ర వాసులు ఎవరూ ప్రభావితం అయినట్లు సమాచారం లేకపోయినా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ముందుజాగ్రత్తగా ఈ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా తాము ఉంటున్న దేశాల్లో గానీ, ప్రయాణాల్లో గానీ ఇబ్బంది పడుతున్న తెలంగాణ వాసులు కింద పేర్కొన్న నంబర్లను సంప్రదించవచ్చని తెలంగాణభవన్ రెసిడెంట్ కమిషనర్ కార్యాలయం వెల్లడించింది. వందన- రెసిడెంట్ కమిషనర్ పీఎస్- 91 9871999044, జి.రక్షిత్‌నాయక్, లైజన్ ఆఫీసర్- ?91 9643723157, జావేద్ హుస్సేన్, లైజన్ ఆఫీసర్- ?91 9910014749, సీహెచ్ చక్రవర్తి, పౌరసంబంధాల అధికారి- ?91 9949351270.

## కోలుకోలేని దెబ్బకొడతాం

మొదటిపేజీ తరువాయి..

ఐఏఈఏ పర్యవేక్షించేది. 2015లో ఇరాన్ - ప్రపంచదేశాల మధ్య జరిగిన అణు ఒప్పందంలో భాగంగా పర్యవేక్షణా కార్యక్రమం అప్పట్లో అమలయ్యేది" అని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ వెల్లడించింది. అత్యాధునిక సెంట్రీఫ్యూజ్ రోటార్ల తయారీ, టెస్టింగ్ చేస్తున్న తెహ్రాన్‌లోని మరో భవనంపైనా ఇజ్రాయెల్ దాడి చేసిందని ఐఏఈఏ తెలిపింది. చాలాపెద్ద కసరత్తుతో యురేనియాన్ని శుద్ధి చేసి న్యూక్లియర్ రియాక్టర్లకు అవసరమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రక్రియలో సెంట్రీఫ్యూజ్‌లు ప్రధాన పాత్ర పోషిస్తాయి. యురేనియం శుద్ధి ప్రక్రియ పతాక స్థాయికి చేరిన తర్వాత, అణ్వాయుధాలను తయారు చేసే క్రమంలోనూ సెంట్రీఫ్యూజ్‌లను పెద్దసంఖ్యలో వినియోగిస్తారు. జూన్ 13న ఇరాన్‌లోని యురేనియం శుద్ధి కర్మాగారాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు సంబంధించి మంగళవారం రోజు కూడా ఐఏఈఏ ఒక ప్రకటనను విడుదల చేసింది. గత శుక్రవారం జరిగిన దాడుల్లో ఇరాన్‌లోని నతంజ్‌లో ఉన్న యురేనియం శుద్ధి కర్మాగారపు అండర్ గ్రౌండ్ హాల్స్ దెబ్బతిన్నాయని గుర్తించినట్లు వెల్లడించింది. నతంజ్ పరిసర ప్రాంతాల్లో రేడియేషన్ స్థాయులు ప్రస్తుతానికి సాధారణ స్థాయిలోనే ఉన్నాయని స్పష్టం చేసింది. పరిసరాల్లోని ప్రజలు, పర్యావరణంపై ప్రభావం చూపేంత తీవ్రంగా అక్కడ రేడియేషన్ లేదని ఐఏఈఏ తేల్చి చెప్పింది. అయితే నతంజ్ యురేనియం శుద్ధి కర్మాగారం లోపల రేడియోలాజికల్, రసాయన కాలుష్యం జరిగి ఉండొచ్చనే ఆందోళనను వ్యక్తం చేసింది. యురేనియం హెక్సా ఫ్లోరైడ్ వంటి ప్రమాదకర యురేనియం అణువులు గాల్లో కలిసిపోయి ఉండొచ్చని, వాటిని మనుషులు పీలిస్తే తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించింది. నతంజ్ యురేనియం శుద్ధి కర్మాగారపు హైరెజెల్యూషన్ శాటిలైట్ ఫొటోలను విశ్లేషించాక ఈ అంచనాలకు వచ్చినట్లు అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ తెలిపింది. ఇస్ఫాహన్, ఫోర్డోలలో ఉన్న యురేనియం శుద్ధి కర్మాగారాల స్థితిగతుల్లో ప్రస్తుతానికి మార్పేం లేదని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్ట్‌లో పేర్కొంది. మరోవైపు ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పోరు తీవ్రమవుతున్న వేళ టెహ్రాన్‌లో పరిస్థితులు రోజురోజుకి దిగజారుతున్నాయి. ఎప్పుడు, ఎటు వైపు నుంచి దాడులు జరుగుతాయే తెలియక టెహ్రాన్ పౌరులు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఏమి చేయలేని నిస్సయహా స్థితిలో ప్రాణాలను కాపాడుకునేందుకు ఉన్న ఊరిని వదిలి వెళుతున్నారు. ఇజ్రాయెల్ భారీగా దాడులు చేస్తుండడంతో వేల సంఖ్యలో ప్రజలు టెహ్రాన్‌ను వీడి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. టెహ్రాన్ నగరాన్ని తక్షణమే ఖాళీ చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించగా, సుమారు



మూడు లక్షల ముప్పై వేల మంది వెంటనే ఆయా ప్రాంతాలను ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ మరిన్ని దాడులు చేసే అవకాశాలు ఉండడంతో భయాందోళనలకు గురవుతున్న ఇరాన్ పౌరులు టెహ్రాన్‌ను ఖాళీ చేస్తున్నారు. దీనితో జనాలు లేక టెహ్రాన్ వీధులు బోసిపోయాయి. అనేక చోట్ల దుకాణాలు మూతపడ్డాయి. ఎటు చూసిన నిర్మానుష్యమైన రోడ్లే దర్శనమిస్తుమన్నాయి. పాసింజర్లు లేక ట్యాక్సీలు ఖాళీగా తిరుగుతున్నాయి. టెహ్రాన్ నగరు శివారు రహదారులు వాహనాలతో కిక్కిరిపోయాయి. భారీగా ట్రాఫిక్ నిలిచిపోవడంతో వందల సంఖ్యలో వాహనాలు రోడ్లపై బారులు తీరాయి. టెహ్రాన్‌లోని లాలెహ్జార్ వీధి ఖాళీ అవుతున్నట్లు కనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నగరంలోని గ్రాండ్ బజార్ సైతం మూతపడడం నగర ప్రజల్లో నెలకొన్న భయాందోళనలకు అద్దం పడుతోంది. గ్యాస్ కోసం ప్రజలు బారులు తీరి కనిపిస్తున్నారు. గ్యాస్ స్టేషన్ల వద్ద వాహనాల పొడవాటి క్యూలు దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల దాదాపు కిలోమీటర్ మేర క్యూ ఉంది. పశ్చిమాసియాలోనే అతిపెద్ద నగరాల్లో ఒకటైన టెహ్రాన్ జనాభా దాదాపు కోటి మంది. ఇది ఇజ్రాయెల్ మొత్తం జనాభాకు దాదాపుగా సమానంగా ఉంది. ఇప్పుడు ఇంతమందిని ఖాళీ చేయించడం, సురక్షిత ప్రాంతాలకు తరలించడం అసాధ్యం. అటు ఇరాన్ ప్రభుత్వం మాత్రం టెహ్రాన్ నగరంలో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని, ప్రజలకు ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదని చెబుతోంది. అయినప్పటికీ భయంతో పౌరులు నగరాన్ని విడిచి వెళ్లిపోతున్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో మూడో జోక్యం సహించం

### ట్రంప్‌కు స్పష్టం చేసిన ప్రధాని మోడీ
### భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి

న్యూఢిల్లీ,జూన్ 18 :
జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. జీ 7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు జమ్మూ కశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోదీ గుర్తు చేసినట్లు వివరించారు. మంగళవారం రాత్రి ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారని చెప్పారు. ఆ క్రమంలో అపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. క్రమంలో జమ్మూ కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌కు మోదీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్ మధ్య పలు దఫాలుగా చర్చలు జరిపి.. ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే నిలువరించా నంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోదీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్



మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం విదితమే. ప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం పాక్ సైతం భారత్ భూభాగంలోని క్షిపణులు, డ్రోనులతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లాలోతారా ప్రభుత్వ కళాశాల మరియు పరిసర ప్రాంతాలలో జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి విభాగాలు జిల్లా స్థాయి ప్లాస్టిక్ నివారణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసెస్ రత్న ప్రసాద్ మరియు జిల్లా క్రీడలు యువజన వ్యవహారాల అధికారి కాసిం




బేగ్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపినారు.
ప్లాస్టిక్ అనేది భూమిపై జీవ, జంతు జాలానికి ప్రమాదకరమైన వస్తువుగా తయారైనదని దీనివల్ల వాతావరణంలో కాలుష్యం పెరగడమే కాకుండా జంతువులు ప్లాస్టిక్ పదార్థాలను తినడం వల్ల చనిపోతున్నాయని కొన్ని సమయాలలో అరుదైన జంతుజాలము అంతరించే ప్రమాదం ఉందని తెలిపినారు. కావున ప్లాస్టిక్ ప్రమాదాన్ని గ్రహించి ప్రజల్లో మనమందరము ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని ప్లాస్టిక్ బదులుగా మట్టిలో కలిసిపోయే కాగితపు మరియు జూటువంటి బ్యాగులను ఉపయోగించాలని, వస్తువుల అమ్మకాలు కొనుగోళ్లలో క్యారీ బ్యాగ్ విధానాన్ని పూర్తిగా నిషేధిస్తే పర్యావరణంలో కాలుష్యము తగ్గి ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపటానికి అవకాశం ఉ ంటుందని తెలిపినారు. ప్రజల్లో అవగాహన కల్పించడానికి విద్యార్థులలో అవగాహనను పెంచి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వినియోగం వల్ల వచ్చే చెడును అనారోగ్య పరిస్థితులను ప్రజలకు తెలియజేయడానికి జిల్లా స్థాయిలో ప్లాస్టిక్ ఫ్రీ పరిసరాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కాసిం బిగ్ తెలిపినారు.
ప్రతి ఒక్కరము ప్లాస్టిక్ తో కూడిన ఎటువంటి క్యారీ బ్యాగులను కానీ, వస్తువులను కానీ ఉపయోగించరాదని భూమిలో కలిసిపోయే గుణమున్నటువంటి వస్తువులను క్యారీ బ్యాగులుగా వాడాలని తెలిపినారు. అప్పుడే ఈ భూమిపై ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి మనము భవిష్యత్తు తరాలు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడానికి అవకాశాలు ఉంటాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో తారా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ నిర్మల ఇతర అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్ డాక్టర్ వాణి ఇతర అధికారులు జిల్లా యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ సిబ్బంది అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

## యువత మారకద్రవ్యాల వినియోగము పట్ల జాగ్రత్తగా ఉండాలి

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లా పట్టణంలోతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో రాష్ట్ర మారకద్రవ్య నిరోధక శాఖ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ మరియు ఎన్సిసి విభాగాల ఆధ్వర్యంలో మారకద్రవ్యాల వినియోగముపై కల్పించడానికి




విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగము దాని చెడు ఫలితాలు అనే అంశముపై క్విజ్ మరియు డిబేట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ తెలిపినారు. మారకద్రవ్యాలు మనిషి జీవితాన్ని నిర్వీర్యం చేస్తాయని యువత మారకద్రవ్యాలను వినియోగించి తమ జీవితాలను నాశనం చేసుకోరాదని తెలిపినారు. మారకద్రవ్యాలకు అలవాటు పడినవారు తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవడమే కాకుండా దాని ప్రభావము కుటుంబముపై సమాజంపై అధికంగా ఉంటుందని కావున మారకద్రవ్యాలను ఏ రూపంలో ఉపయోగించినది నేరమని మారకద్రవ్యాలకు సంబంధించిన అమ్మకము మరియు కొనుగోళ్లకు సంబంధించిన విషయము తెలిసినట్లయితే రాష్ట్ర మారకద్రవ్య నియంత్రణ శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1908 మరియు తెలంగాణ ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో కంట్రోల్ రూమ్ నెంబర్ 8712671111 కు సమాచారము అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్ డాక్టర్ వాణి ఎన్సిసి అధికారి డాక్టర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లాని పరామర్శించిన తెలంగాణ ఐటీ,పరిశ్రమ లశాఖ మంత్రి శ్రీధర్ బాబు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యంన్యూస్ :జూన్ 18

ఇటీవల స్వల్ప ప్రమాదానికి గురై హైదరాబాద్ లోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి గారిని బుధవారం తెలంగాణ ఐటీ, పరి శ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



# సంఘర్షణల మధ్య చిరునవ్వులు అందరికీ పంచుతున్న ఆధ్యాత్మిక గురువు

## నేడు అంతర్జాతీయ ఆనంద దినోత్సవం

ఇబ్రహీం రాత్రీపగలూ తుపాకుల గురించే కలలు కంటూ ఉంటాడు. అతని ఇద్దరు అన్నదమ్ములనూ ఐసిస్ ఉగ్రవాదులు తన కళ్లెదుటే కాల్చివేయటం అతనికింకా గుర్తుంది. ఎలాగోలా తాను తప్పించుకుని వచ్చినా, ఆ జ్ఞాపకాలు మాత్రం తనతోనే ఉండిపోయాయి. కన్ను మూస్తే చాలు ఆ క్షణాలే గుర్తుకు



వస్తాయి. ఇబ్రహీంకి అప్పుడు పన్నెండేళ్లు.
ఇంత జరిగినప్పటికీ, అంతటి యద్ధం మధ్యలోనే అతడు మరలా నవ్వటం నేర్చుకున్నాడు.
"ఈ పది నిముషాల ధ్యానం నాకు ఒక పూర్తి రాత్రి నిద్రలా అనిపిస్తుంది. ఆ భయంకరమైన కలలన్నీ ఇపుడు రావటం లేదు." అని తన ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ తో అతడు చెప్పాడు.
అదే శరణార్థి శిబిరంలో ఉంటున్న మరొక కుర్రవాడు, పూర్వం తీవ్రవాదుల ఆయుధాలను మోసుకుని వెళ్లేవాడు. తనకు గుర్తున్న ఆనందకరమైన జ్ఞాపకాన్ని గీసి చూపమంటే అతడు కలష్నికోవ్ తుపాకిని గీసి చూపేవాడు. సుదర్శన క్రియ, ధ్యానం నేర్చుకున్నాక అతడు "నాకిపుడు బాగుంది." అని తనలోతాను నెమ్మదిగా అనుకున్నాడు.
వేల మైళ్ల దూరంలో ఉన్న యూసుఫ్ మజీద్ కు 2000వ సంవత్సరం తన జీవితాన్ని ఛిన్నాభిన్నం చేసిన సంవత్సరంగా గుర్తుండిపోయింది.
"ముగ్గురు కుటుంబ సభ్యులను కోల్పోయాను. తలలో బుల్లెట్ దిగినా, ప్రాణాలతో బయటపడ్డాను, కాని నిరుపేదగా మిగిలాను. ఇపుడు నేను పెంచి పోషించేందుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు."
ఇరాక్ యుద్ధ సమయంలో సైన్యంలో గురికాడుగా చేరేటప్పటికి టామ్ వాస్ వయసు కేవలం 19 ఏళ్లే. "నాకు ఇరవయ్యేళ్లు వచ్చేసరికే నేను అనేకమంది చావును కళ్లారా చూశాను. కాని నాకు ఆప్తులైన ఇద్దరు మిత్రులు అదే యుద్ధంలో మరణించాక, అప్పుడు, నేనింకా ఎందుకు బతికున్నానా అనిపించింది. అదే ప్రశ్న నన్ను చాలాకాలం వెంటాడింది."
యెమెన్ నుండి వచ్చిన శరణార్థి మవాహిబ్-అల్-షైబానీ కి జవాబు చెప్పేటంత సమయం కూడా లేదు. పారిపోవటం తప్ప వేరే దారి ఏదీ లేదు. "రెండు జతల బట్టలు తప్ప నా దగ్గర మరేమీ లేవు. ఆరోజు నేను ఎక్కిన పడవ నాకింకా గుర్తుంది. అంతా చిమ్మచీకటిగా, ఎలుకలు తిరుగాడుతూ..."
ఈ బాధాకర అనుభవాలకు భారతదేశంతో, భారతీయ ఆధ్యాత్మికతతో సంబంధం ఏమిటని అడుగుతున్నారా?
ఉంది. సంపూర్ణంగా ఉంది.
గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ అందించిన జ్ఞానం, సహకారం, మానవతా సహాయంతో, వీరిలో ప్రతీ ఒక్కరూ మరలా చిరునవ్వు నవ్వగలిగే మార్గాన్ని కనుగొన్నారు. ఈరోజున యూసుఫ్ సిరియాకు తిరిగి వెళ్లి, అక్కడ తనలాగే యుద్ధపు కోరల్లో చిక్కుకున్న బాధితులకు ఉపశమనాన్ని కలిగిస్తున్నాడు. టామ్ అమెరికాలో వేలాది మంది యుద్ధ సైనికులకు, వారి భయంకర అనుభవాలను మరచిపోయేందుకు ధ్యానం, సుదర్శనక్రియ నేర్పుతున్నాడు. అత్యాచార బానిసలుగా మారే చివరిక్షణాలనుండి వేలాదిమంది యాజిదీ మహిళలను, పిల్లలను రక్షించేందుకు సహాయపడ్డాడు మవాహిబ్.
గత 43సంవత్సరాలకు పైగా గురుదేవులు యుద్ధ క్షేత్రాలలో, శరణార్థి శిబిరాలలో, జైళ్లలో ఒకే ఒక లక్ష్యంతో పనిచేస్తూ వస్తున్నారు. ఆ లక్ష్యం %-% ప్రతీ ఒక్కరి ముఖంలోనూ చిరునవ్వు చూడటం. కాశ్మీర్ నుండి ఇరాక్ వరకు, కొలంబియా నుండి వెనెజులా వరకు, ఛత్తీస్ గఢ్ కీకారణ్యాలనుండి యుద్ధంతో అట్టుడికిన అలెప్పో వరకు ప్రజలు తమ బాధల బరువును దింపుకుని, భయంకర జ్ఞాపకాలను వదల్చుకుని, అంతరంగంలోని ప్రశాంతతను మరలా కనుగొనటంలో ప్రజలకు సహాయం చేశారు గురుదేవ్.

### నక్సలైట్ల ముఖంలో ఆనందం

"మేం కష్టాలు అనుభవించాం. ప్రజలు విసిగిపోయారు. అందుకే నక్సల్ ఉ ద్యమం వైపు మళ్లాం." అని హైదరాబాదుకు చెందిన ఒక మాజీ నక్సలైట్ తన అనుభవాన్ని పంచుకున్నాడు. "గురుదేవ్ ఒక్కరే మమ్మల్ని సరిగ్గా అర్థం చేసుకున్నారు. ఆయన బోధనలు, ప్రాణాయామం, యోగ మమ్మల్ని ప్రశాంతంగా ఆలోచించేందుకు సహాయం చేశాయి."
దశాబ్దాలపాటు నక్సలైట్లు భయంలోనే బ్రతికారు %-% పోలీసుల భయం,



ప్రత్యర్థి వర్గాలతో భయం, స్వంత కేడర్ లో ఎవరు ఎదురుతిరుగుతారో అని భయం. కాని వారు గురుదేవుల బోధలు విన్న అనంతరం వారిలో ఏదో మార్పు వచ్చింది.
"ఈ హత్యల మూలంగా ఎప్పుడూ భయమే ఉండేది. కాని మేం గురుదేవులను కలిశాక, మరొక మార్గం ఉందని తెలుసుకున్నాము. వారి వద్దనుండి మేం నేర్చుకున్న దానిని ఇపుడు ఇతరులకు పంచుతున్నాము %-% ఆయుధాలతో కాదు, ప్రేమ, ఆనందాలతో పంచుతున్నాము."
"ప్రతీ నేరస్తుడి లోపలా, సహాయం కోసం ఏడుస్తున్న ఒక బాధితుడు ఉ ంటాడు." అని గురుదేవ్ అంటారు.
మణిపూర్, అస్సాం, బీహార్, ఛత్తీస్ గఢ్, ఝార౦ండ్ లలోని వేర్పాటు బృందాలకు, ప్రభుత్వాలకు మధ్య పరస్పర విశ్వాసాన్ని కల్పించేందుకు ఆయన కొన్ని దశాబ్దాల కాలం పనిచేశారు.
సం. 2013 లో 700మంది మాజీ గెరిల్లా యోధులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ అంతర్జాతీయ కేంద్రంలో నెల రోజుల పునరావాస శిక్షణ పొందారు. వారిలో



231 మంది అస్సాం లోని ఉల్ఫా తీవ్రవాదసంస్థకు చెందినవారు. ఈరోజున వారిలో కొందరు వ్యవసాయదారులుగా, ఇతరులు గంధపు చెక్కలు, కలప వ్యాపారులుగా, కొద్ది మంది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్లుగా జనజీవస్రవంతిలో కలసి ఆనందంగా జీవిస్తున్నారు.
ఆగస్టు 14, 2017న 68 మంది మణిపూర్ మిలిటెంట్లు వారి ఆయుధాలను అప్పగించి లొంగిపోయారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సహకారంతో వారందరూ తమ జీవితాలను సరిదిద్దుకుంటున్నారు.
ఝార౦ండ్ లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కో-ఆర్డినేటర్ గా పనిచేస్తున్న మాజీ నక్సలైట్ ఎమ్. కె. బెనర్జీని అడిగితే, "నన్నే చూడండి. నేను ఇప్పటికీ వ్యవస్థతో పోరాడుతూనే ఉన్నాను %-% కాని ఇది ఆయుధాలతో కాదు. ఇది మంచితనంతో కూడినది. ఇది ఎక్కువ ప్రభావవంతంగా పనిచేస్తోంది."
"బుల్లెట్లను వదిలేసి బ్యాలట్ ను తీసుకోండి." అని సం. 2009లో గురుదేవ్ నక్సలైట్లకు పిలుపునిచ్చారు. వెనువెంటనే, ఇద్దరు మాజీ మావోయిస్టు నేతలు లోక్ సభ ఎన్నికలలో పోటీ చేశారు.
ఆర్ట్ ఆఫ్ లివింగ్ పునరావాస శిక్షణ పొందిన అనంతరం ఒక మాజీ ఉల్ఫా తీవ్రవాది ఇలా అన్నాడు: "జీవితంలో మొట్టమొదటిసారి, నేను స్పష్టంగా ఆలోచించగలుగుతున్నాను. నేనేం చేయాలో నాకు తెలుసు. నా కుటుంబాన్ని పోషించుకోవడానికి కావలసిన నైపుణ్యం నాదగ్గర ఉంది."

### యుద్ధంతో చితికిపోయిన ప్రపంచానికి సాంత్వన

సిరియా యుద్ధం ఒక తరం పిల్లల బాల్యాన్ని సర్వనాశనం చేసింది. వారిలో చాలామంది ఆత్మహత్యలు చేసుకునే స్థితికి చేరుకున్నారు.
అటువంటి చోట గురుదేవ్ వారిని చేదుజ్ఞాపకాల నుండి బయటకు తెచ్చే కార్యక్రమాలు చేపట్టి దాదాపు 20,000 మంది యుద్ధ ప్రభావిత ప్రజలను, 5,000 మంది యువతను మరలా జీవితంలో స్థిరంగా నిలదొక్కుకునేలా సహాయపడ్డారు.
లెబనాన్ లోని ట్రిపోలీకి చెందిన 12 ఏళ్ కుర్రవాడు, "నా శరీరానికి హాయినిచ్చి, మనసునుండి సమస్యలను ఖాళీ చేసే ప్రక్రియలను నేర్చుకున్నాను. ఇవి నాలోని ఆందోళనను, కోపాన్ని పోగొట్టాయి. ఈ ఆనందకరమైన ప్రదేశానికి ప్రతీ ఒక్కరూ రావాలని నా కోరిక." అని పేర్కొన్నాడు.
ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఎక్కడ పనిచేసినా ఆధ్యాత్మిక చింతనతోబాటు మానవతా సహాయాన్ని కూడా అందిస్తుంది. ఖైదీలు, తీవ్రవాదులు, యుద్ధ బాధితులు %-% ఎవరైనా సరే వారి మానసిక ఒత్తిడిని పోగొట్టుకునే మార్గాలతో బాటుగా సంపూర్ణమైన, అర్థవంతమైన జీవితాన్ని గడిపేందుకు అవసరమైన నైపుణ్యాలను కూడా నేర్చుకుంటారు.
"ప్రపంచంలోని అన్ని మూలలా శాంతిని పంచాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మనందరిదీ అయిన ఈ భూప్రపంచపు కుటుంబంలోని ప్రతీ ఒక్క సభ్యుడూ ఆనందంగా ఉండేవరకూ మన ఆనంద దినోత్సవపు లక్ష్యం అసంపూర్తిగా ఉ న్నట్లే." అని అంటూ ఆ లక్ష్యాన్ని చేరేందుకు ప్రపంచ ప్రజలకు స్ఫూరినిస్తున్నారు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్.

## సార్వజనీనమైన భాష యోగ

గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్

కొంతమంది వ్యక్తులు యోగా ను కేవలం సాధారణంగా నేర్చుకునే విషయాలలో ఒకటి గా భావిస్తూ ఉ ంటారు. కొత్తగా పుట్టిన శిశువు సహజంగానే యోగి. తాను పుట్టినది జపాన్లో సందడిగా ఉండే ఓ నగరంలో కావచ్చు, ఆఫ్రికాలోని ఒక నిశ్శబ్ద గ్రామం కావచ్చు, లేదూ మధ్యభారతంలోని ఒక గ్రామీణ ప్రాంతం కావచ్చు - ఆ ప్రదేశాలకు, కాలాలకు, సమూహాలకు అతీతంగా ఒక క్రొత్తగా జన్మించిన శిశువు సహజంగానే యోగి.

నిద్రించే శిశువు సహజంగానే ముద్రలు వేయడం మనం చూసే ఉ ంటాము. పొట్టనుండి దీర్ఘ శ్వాసలు తీసుకొని వదలడం, ఒక యోగి లాగా ఒళ్ళు సాగదీయడం, రోగ నిరోధక శక్తికి, జీర్ణ ప్రక్రియకు తోడ్పాటు అందించేందుకు, వెన్నెముక బలంగా తయారయ్యేందుకు అవసరమైన అన్ని భంగిమలూ ఆ శివారు సహజంగానే చేయటం మనం గమనించవచ్చు. మనందరం పుట్టుకతో యోగులమే. అయితే, ఆ చిన్నతనపు అమాయకత్వం, సహజమైన పొందిక మనం పెరిగి పెద్దైనాక కూడా మనతో ఉంటే ఇక విడిగా యోగ సాధన అవసరమే లేదు. కానీ మనం పెరిగి పెద్దవుతున్న కొద్దీ కొత్త సంస్కారాలు, కొత్త ఆలోచనలు మన మనసుపై మేఘాల్లా కమ్ముకొని, సామరస్యాన్ని దెబ్బతీస్తాయి, మన సహజ స్వభావాన్ని కోల్పోయేలా చేస్తాయి, మనశ్శాంతిని మనకు దూరం చేస్తాయి. అందువల్ల, శారీరక సమతుల్యత, బుద్ధి కుశలత, మానసిక, భావావేశ సంతులనం కొరకు యోగా, యోగ సాధన మనకు ఆవశ్యకం అయ్యాయి.

### యోగ - పనిలో నైపుణ్యం

మీరొక వ్యవసాయదారుడు కావచ్చు, ఓ విద్యార్థి కావచ్చు, ఒక గృహిణి కావచ్చు, లేదా ఓ పెద్ద కంపెనీకి యజమాని అయ్యుండొచ్చు. ఏ బాధ్యతలో మీరున్నా - మనసులో స్పష్టత, శరీరంలో శక్తి, హృదయంలో చక్కటి ప్రశాంతతను కలిగి ఉండాలి.



యోగ అనేది జీవితంలో ఏదో పొందాలనే ఉద్దేశ్యంతో చేసేది కాదు. పరిస్థితుల ప్రభావానికి లోబడకుండా, మనం చేసిన లేదా చేసే పనులకు లభించే ఫలితాలపై ఆశ పడకుండా, జీవితాన్ని పరిపూర్ణంగా ఆస్వాదించే నైపుణ్యాన్ని మనకు ప్రసాదించేదే యోగ.

పతంజలి మహర్షి, ఓ అసాధారణ ప్రజ్ఞాశాలి, ఓ శాస్త్రవేత్త, వ్యాకరణకర్త, మనస్తత్వవేత్త, దీర్ఘదర్శి - అద్భుతమైన ఈ ఆంతరంగిక యోగ శాస్త్రాన్ని కొన్ని వేల సంవత్సరాల క్రితమే క్రోడీకరించారు, ఆయన ప్రతిపాదించిన ఈ కాలాతీత సూత్రాలు - అన్ని సంస్కృతులకు, భాషలకు, కాలానికి, ప్రదేశాలకు అతీతంగా ఉండి, తన మనసును, భావావేశాలను మనిషి స్వాధీనంలోకి తెచ్చుకునే ఆరోగ్య భాష్యాలు. దురదృష్టవశాత్తు చాలామంది యోగాను అపార్థం చేసుకుని, దాన్ని మతానికి ఆపాదించి, యోగాను కేవలం భౌతికమైన ఆసనాలుగానో, శరీరాన్ని సాగదీసే ఓ ప్రక్రియగానో భావిస్తున్నారు.

యోగ అనేది సర్వ మానవాళికి ఆవశ్యకం. భూమికి గల ఆకర్షణశక్తి అనేది ఏ ఒక్క మతానికో,సముదాయానికో కాక అందరికీ సంబంధించినట్లే, యోగా కూడా మతాలకు, సంస్కృతులకు అతీతమైనది. ప్రతీ వ్యక్తి తన గురించి తాను తెలుసుకునేందుకు, ప్రపంచంతో మమేకమయ్యేందుకు యోగా ఒక చక్కని మార్గం.
యోగా ఒక సంపూర్ణమైన శాస్త్రం మానవ శరీరంలోని వివిధ రసాయనిక ప్రక్రియలను అనుసంధానం చేసి, భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక భావావేశాలను సమతుల్యం చేసేదే యోగా.
మానసిక ఆరోగ్య సంరక్షణ, న్యూరోసైన్స్ పరిశోధనా సంస్థ (%చీ×వీనూచీూ%), బెంగళూరు వారు చేసిన పరిశోధనల ప్రకారం మానసిక రుగ్మతలను, నరాల బలహీనత తదితర వ్యాధులను నయం చేయడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుంది. శ్రీ శ్రీ ఇన్స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్డ్ రీసెర్చ్ (%ూూ×ూూ=%) పరిశోధనల ఫలితాలు కూడా శారీరక, మానసిక ఆరోగ్యాల గణనీయ అభివృద్ధికి యోగా ఉపయోగపడిందని తెలియజెప్పాయి. అలాగే రోగ నిరోధక శక్తి పెరిగేందుకు, ఒత్తిడిని పెంచే కార్టిసాల్ ను తగ్గించేందుకు, వయసు పెరుగుదలను మందగింపజేసే ఎంజైములను విడుదల చేసేందుకు, నాడీ వ్యవస్థ సరైన తీరులో పనిచేసేందుకు, ఆనందాన్ని పెంచే 'డోపమైన్' ఉత్పత్తి గణనీయంగా పెంచేందుకు,మెదడులోని గ్రే మేటర్ ను పెంపొందించేందుకు, నిద్రలేమి, కుంగుబాటుల నుండి బయల్పడేందుకు యోగా దోహదం చేస్తుంది అని నిరూపించబడింది.
వీటన్నిటికన్నా - మన మనసును వర్తమానంలోకి తీసుకు వచ్చి, నకారాత్మక భావనలను తొలగించి, గాఢమైన విశ్రాంతిని, మనశ్శాంతిని పెంచి ఆనంద పారవశ్యానికి యోగా బాటలు వేస్తుంది.

### యోగ సూత్రాలతో జీవనం సాగించడం

మీ కారులో ఇంధనం నింపాలంటే ఎక్కడో ఒకచోట కారును ఆపవలసిందే. ఇంధనం నింపకుండా, మరమ్మత్తులు లేకుండా కారుని నిరంతరం నడపడం అసాధ్యం. అలాగే, మనం కూడా శక్తిని నింపుకునేందుకు కొంత విరామం తీసుకోవాలి. ఎన్ని గంటలు యోగ సాధన చేశారు అనేదానికన్నా- ఎంత గుణాత్మకంగా, ఉత్సాహంగా, వర్తమానంలో ఉంటూ, శక్తియుతంగా సాధన చేశారు అనేది ముఖ్యం. ప్రకృతితో మమేకం కావటం, చిన్న చిన్న విషయాలకు కూడా ఆనందించటం - అంటే తోట పనిలో నిమగ్నం కావడం, కూనిరాగాలను సైతం ఆస్వాదించడం, వివిధ రకాల, వివిధ రంగుల పుష్పాలను చూసి తన్మయత్వం చెందడం - ఇవన్నీ మన ఆత్మానందాన్ని పెంపొందింపజేసి, మన వ్యవస్థను బలోపేతం చేసేవే!

యోగ అనేది మనకు సంబంధించనిదో, లేదా అనవసరమైన విషయమో కాదు. అది మన జీవితాలతో పూర్తిగా ముడిపడి ఉంది, మనం మన సహజ స్వభావంలో పనిచేస్తుంటే మనం యోగ సాధన చేస్తున్నట్లే. ఉదాహరణకు చలిగా ఉ న్నప్పుడు కొంతమంది వ్యక్తులు బొటన వేలిని మిగతా నాలుగు వేళ్ళ లోపలికి చొప్పించి, చేతులు కట్టుకుని ఉంటారు, యోగ పరిభాషలో బొటనవేలు విశేషమైన శక్తిని కలిగి ఉంటుంది. బొటనవేలు వేడిని పొందితే, మిగతా శరీరానికి కూడా ఆ వేడి ప్రసరిస్తుంది. ప్రతీ ఒక్క వేలి చివరి కొనా మన శరీరంలోని ఒక్కో సూక్ష్మ శక్తి స్థానంతో సంబంధం కలిగి ఉంటుంది. ఆ వేలికొనలను ఉత్తేజ పరచడం ద్వారా, ఆయా శరీర భాగాలు వివిధ రకాల స్వస్థతలను మనం పొందవచ్చు. యోగా అంటే ఇలాంటి సూక్ష్మ స్వస్థత పద్ధతులను గమనించడం, వాటిని ఎరుకలోకి తీసుకురావడం. చక్కని ఎరుకతో మన జీవితాన్ని కొనసాగించినట్లయితే- మాట్లాడేటప్పుడు, శ్వాస తీసుకుని వదిలేటప్పుడు, పని చేసేటప్పుడు, ఇలా ఏం చేస్తున్నా సరే పూర్తి ఎరుకతో చేయగలిగితే, జీవితం ధ్యాన స్థితిని అనుభవిస్తుంది. తద్వారా మనం ఆరోగ్యంగా, సంపూర్ణ శక్తి తో, ఉ త్సాహభరితంగా జీవించవచ్చు.

యోగా మీకు ఈ రణగొణ ధ్వనులతో నిండిన ప్రపంచంలో- ప్రశాంతంగా ఆలకించేందుకు ఓ చక్కటి స్థిరతనిస్తుంది, గందరగోళ పరిస్థితులలో, నిశ్శబ్దంగా పనిచేయడమెలాగో నేర్పుతుంది, భయాందోళనలతో నిండి ఉన్న ప్రపంచంలో, మీతో నిలచి, మీరు ఒంటరివారు కాదని గుర్తు చేస్తుంది.

## మరిపెడ మండల నూతన మెడికల్ అసోసియేషన్ ఎన్నిక

### అధ్యక్షులు గాండ్ల రాజు శ్రీనివాస మెడికల్ ఉపాధ్యక్షుడు మూడ్ శ్రీకుమార్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 18 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని కరుణ మినీ ఫంక్షన్ హాల్లో మహబూబాబాద్ జిల్లా మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి వారి ఆధ్వర్యంలో మరిపెడ మండల మెడికల్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.. ఇందులో గౌరవ అధ్యక్షులుగా జక్కుల అశోక్ శ్రీ బాలాజీ మెడికల్, అధ్యక్షులుగా గాండ్ల రాజు శ్రీనివాస మెడికల్, ఉపాధ్యక్షులుగా మూడ్ శ్రీకుమార్ శ్రీ శ్రీ ఏ టు



జెడ్ మెడికల్,అజ్మీర నారాయణ తిరుమల మెడికల్ ఏజెన్సీ ప్రధాన కార్యదర్శి గా గొడగు శ్రీను శ్రీ బాలాజీ మెడికల్ వీరారం, సహాయ కార్యదర్శిగా నిరంజన్ రెడ్డి వంగ -శ్రీ సాయి అపోలో ఫార్మసీ,కోశాధికారి గా ఇంజమూరి మధు మధు మెడికల్, కోట్ల హరి ప్రసాద్ సాయి గణేష్ మేడికల్, కమిటీ సభ్యులు గా కిరణ్ శివసాయి మెడికల్ ఎల్లంపేట, పెద్దబోయిన గంగరాజు శివసాయి అపోలో ఫార్మసీ బురహన్ పురం, వెంకటేష్ కాకతీయ మెడికల్, వీరబద్రం వీరబద్ర మెడికల్, పాషా కేర్ మెడికల్, ఈసి మెంబెర్స్ గా బయ్య గణేష్ గణేష్ మెడికల్ తాళ్ల ఊకల్, రవి సాయి మాత మెడికల్, గౌరవ సలహాదారుగా వేణు వీరా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, ఇస్లావత్ రామారావు హర్ష మెడికల్ ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో మరిపెడ మండల కెమిస్ట్ %డ% డ్రగ్గిస్ట్ సభ్యులు అందరు పాల్గొన్నారు.

## ఝాన్సీ రెడ్డిని కలిసిన పంతం సురేందర్

సాక్ష్యం న్యూస్, జూన్ 18 తొర్రూర్ ప్రతినిధి: నూతన తెలంగాణ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలుకి బుధవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో




పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ %డ% తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా ఎంపికైన శుభసందర్భంగా, సూర్య తెలుగు దినపత్రిక తొర్రూరు డివిజన్ ఆర్ సి రిపోర్టర్ మరియు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ఝాన్సీ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ..ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో అధిరోహించి, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలకు, ఝాన్సీ రెడ్డి అమూల్యమైన సేవలు అందించాలని కోరారు. ఈ పదవి రావడం పాలకుర్తి నియోజకవర్గానికి కాంగ్రెస్ అధిష్టానం అందించిన అరుదైన గౌరవమని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో అతి తక్కువ కాలంలోనే ఝాన్సీ రెడ్డి సముచిత స్థానం సంపాదించి, ప్రతిభకు దగ్గ గుర్తింపు లభించడం అభినందనీయమన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో నీడలేని పెదోడికి గూడు

### అర్హుల అందరికీ నేడు దాట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు
### దాట్ల మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్

సాక్ష్యం న్యూస్ జూన్ 18 దంతాలపల్లి ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు డిప్యూటీ స్పీకర్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ సహకారకారంతో మాజీ సర్పంచ్ కొమ్మినేని



రవీందర్ ఆధ్వర్యంలో అర్హుల అందరికీ నేడు దాట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందించి నూతన గృహనిర్మాణానికి ముగ్గు పోయడం జరిగింది.భూమిపూజ అనంతరం లబ్ధిదారులు మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ కి సాధారణంగా శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూలక్ష్మి, పి.ఎస్.ఎస్.సి డైరెక్టర్ పేరాల కాంతారావు, పొడిశెట్టి భాస్కర్,మెట్టు ఏసేబు, డోనికేని వీరన్న, గుండగాని ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## అయ్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### సాగర్ ఎడమ కాల్వ దుస్థితి చూడండి
### మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి
### కాల్వ కట్టలను పరిశీలించిన సిపిఎం బృందం

మిర్యాలగూడ డివిజన్ జూన్ 18 (సాక్షం న్యూస్): అయ్యా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సాగర్ ఎడమ కాలువల దుస్థితి ఒక్క సారి అధికారులతో కలిసి పరిశీలించండి కాలువ కట్టలకు లైనింగ్ లేక కోతలకు గురవుతున్నాయి అనేక చోట్ల బొంగలు పడి గండి పడే ప్రమాదంగా ఉన్నాయి ఈ వానాకాలం సీజన్ లో నీటిని విడుదల చేస్తే కాల్వ కట్టలు తెగి పంట పొలాలతో పాటు అనేక గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉంది. ఆయకట్టు ప్రాంతానికి చెందిన వారిగా భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న మీరు నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి ఒకసారి కాల్వ కట్టలను పరిశీలించండి.. మరమ్మతులకు నోచుకోక బలహీనంగా ఉన్న కాల్వ కట్టలు మీకు కనబడతాయి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం బృందం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలోని దొండ వారి గూడెం బ్రిడ్జి మైల్ 41 వద్ద కోతలకు గురవుతున్న కాల్వ కట్టలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాల్వ సాగర్ నుండి ఖమ్మం జిల్లా పాలేరు వరకు 179 కిలోమీటర్ల విస్తరించి ఉందని తెలిపారు. గతంలో ఎడమ కాలువ కట్టలకు లైనింగ్ ఏర్పాటు చేశారని అక్కడక్కడ సీసీ లైనింగ్ ఏర్పాటు చేయకుండా వదిలేశారని ఆరోపించారు. ప్రతి 10 నుంచి 15 కిలోమీటర్ల లోపు అనేక చోట్ల కాల్వ కట్టలు బలహీనంగా ఉండి కోతకు గురవుతున్నాయని



ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వ కట్టలు పూర్తిగా తెగిపోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ప్రస్తుత వానకాలం సీజన్ రాబోతుందని ఆగస్టులో సాగునీరు విడుదల చేస్తే ఆ వరదలకు కాలువ కట్టలు పూర్తిగా తెగే అవకాశం ఉందని చెప్పారు. దీనివలన పంట పొలాలతో పాటు అనేక గ్రామాలు నీటిలో మునుగుతాయని తెలిపారు. నాగార్జునసాగర్ ఎడమ కాలవ కింద కిష్టాపురం, వజిరాబాద్, ముది మాణిక్యం, ములకల కాలువ, జాన్ పాడ్, మేజర్లు ఉన్నాయని ఎన్నో ఏళ్లుగా మరుమత్తులకు నోచుకోవడం లేదన్నారు. ఇటీవల కాలంలో సాగునీటి ప్రాజెక్టులపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులతో మిర్యాలగూడలో సమావేశం జరిపిన ఉత్తంకుమార్ రెడ్డి కాల్వకట్టల మరమ్మత్తుల కోసం నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఇటీవల మిర్యాలగూడలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కాలువలో మరమత్తులకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని కానీ ఇప్పటివరకు నిధులు మంజూరు చేయకపోవడంతో కాలువ కట్టలు దుర్భరంగా ఉన్నాయని తెలిపారు. సాగునీరు విడుదల చేసేందుకు మరో నెల 15 రోజులు గడువు ఉందని ఆలోపు కాలువ కట్టలకు పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, జిల్లా నాయకులు డా మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు బొగ్గరపు కృష్ణయ్య, రేమిడాల బిక్షం, వలమల్ల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలో కుప్పకూలిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

### నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

ఖానాపురం జూన్ 18 (సాక్ష్యం న్యూస్ ): కాంగ్రెస్ పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఖానాపురంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల కోసమే సంక్షేమ పథకాలు ఇస్తామంటూ కాంగ్రెస్ నాయకులు హడావుడి చేస్తున్నారని విమర్శించారు. రైతులను,మహిళలను,వృద్ధులను,విద్యార్థులను,యువకులను అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. గత 18 నెలలుగా గ్రామాలలో పరిపాలన, అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు జరగడం లేదు స్థానిక సంస్థల ఎన్నికల ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అంటూ హడావుడి చేస్తున్నారన్నారు. ప్రతి రైతుకు ఎకరాకు 25 వేల రూపాయలు బాకీ పడ్డా రేవంత్ సర్కార్ , రైతులకు బాకీ పడ్డ మొత్తం రైతు భరోసా డబ్బులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా , ఇతర సంక్షేమ పథకాలు ప్రజలకు అందివ్వాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించే సత్తా కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన ఆరూ గ్యారెంటీలు, 420 హామీలపైన ప్రజలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ ప్రభుత్వం లో శాసనసభ్యుడిగా నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మాత్రమే గ్రామాలలో, తండాలలో పట్టణాలలో కనబడుతున్నవని తెలిపారు. రాష్ట్రస్థాయిలో నర్సంపేట నియోజకవర్గంను అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచానన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా పాకాల- రామప్ప ప్రాజెక్ట్, జిల్లా హాస్పిటల్, మెడికల్ కళాశాల, పల్లె దావఖానాలు, గోదాములు, బీటీ రోడ్లు సిసి రోడ్లతో శాశ్వత ప్రాతిపాదికన నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం 108 గా పనిచేసింది. గెలిచిన ఎమ్మెల్యేకు గ్రామాల అభివృద్ధి పైన విజన్ లేదని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధిపై కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. బ్రిడ్జిలు, బీటీ రోడ్లు,చెక్ డ్యాములు కమిషన్ల కోసం అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల పేరిట కాంగ్రెస్ నాయకులు రైతులను నిలువు దోపిడి చేశారని విమర్శించారు. ఖానాపురం మండలంలో అకాల వర్షాలతో రైతులు నష్టపోతే ఒక్క రూపాయి నష్టపరిహారం అందించలేకపోయారని,కాంగ్రెస్ నాయకులు ఏముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారన్నారు. ప్రతి మహిళకు ,వృద్ధులకు బాకీ పడ్డ సొమ్మును చెల్లించిన తర్వాతనే కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడగాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బిఆర్ ఎస్ కు పూర్వవైభవం తీసుకురావాలని,అందుకు కార్యకర్తలు పట్టుదలతో పనిచేయాలని సూచించారు. మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి గ్రామంలో మనం చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు వివరించాలన్నారు. నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహలక్ష్మి వెంకటనర్సయ్య , ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోత్ రామస్వామి, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ , మాజీ జెడ్పిటిసిలు, క్లస్టర్ బాధ్యులు, గ్రామాల ఇన్చార్జిలు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు,వేజేళ్ళ కిషన్ రావు , ఎస్ కె. మౌళన ,తక్కళ్ళపెల్లి బాబురావు , మాచర్ల కొమ్మాలు , రామసహాయం ఉపెందర్ రెడ్డి , గుగులోత్ బాలు , కొరెసుధాకర్ ,భానోత్ శ్రీనివాస్ నాయక్ , బోడవీరన్న, నాయక్ , జాటోత్ సదర్ లాల్ , ఎస్ కె. మస్తాన్ ,ఆబోతు ఆశోక్ మహిళా యూత్ నాయకులు ,అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మండల,గ్రామ కమిటీ బాధ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






## అంతర్జాతీయ కళాకారుడు రామ్ నాయక్ ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గద్దర్ తెలుగు సినీ అవార్డుల ప్రధాన మహోత్సవ జ్ఞాపికను రూపొందించిన ప్రముఖ కళాకారుడు రామ్ నాయక్ ను అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య మంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు మరియు సినీ ఆటోగ్రాఫి మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు,తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ దిల్ రాజు గారు చేతుల మీదుగా సన్మానం అందుకున్నారు రామ్ నాయక్. ఆయన రూపొందించిన జ్ఞాపికను ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూగద్దర్ ప్రపంచ సాంస్కృతిక విప్లవోద్యమ నాయకుడు తన పాటతో తన మాటతో యావత్ తెలంగాణ సమాజాన్ని ముక్తకంఠంతో ఏకతాటి మీదికి యావత్ ప్రపంచానికి తెలియజేశారు అమెరికాలో, లండన్లో, కెనడాలో, దుబాయిలో అనేక అంతర్జాతీయ వేదికల మీద తను గీసిన బొమ్మలు కోట్లాదిమంది జీవితాలను ప్రభావితం చేసాయి. . ఈ సందర్భంగా రామ్ నాయక్ ప్రపంచ పర్యావరణ సంస్థ సభ్యుడుగా ఉండి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అంతర్జాతీయ పర్యావరణవేత్త అధ్యక్షులు భద్ర గారు అభినందించారు

ప్రకృతి కోసం పరితపిస్తూ ఈ స్థాయికి ఎదిగానని అయన గుర్తుచేసుకున్నారు . ముఖ్యంగా గౌరవనీయులు ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మనసును కూడా గెలుచుకున్న నిజమైన కళాకారుడు అవడం నా జన్మజన్మల అదృష్టంగా భావిస్తున్నాను అని రాంనాయక్ ఆనందం వ్యక్తం చేసారు.

భద్ర గారు మాట్లాడుతూ రామ్ నాయక్



తీసుకొచ్చిన వీరుడు. తెలంగాణ తల్లి నిజమైన సుపుత్రుడు నాలుగున్నర కోట్ల బిడ్డల అసలైన శిశలైన ఆత్మగౌరవ ప్రతీక దానికి పూర్తి రూపాన్ని రామ్ నాయక్ తన అద్భుత కళాకాండంతో అద్భుతమైన జ్ఞాపికను గద్దర్ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తన జ్ఞాపిక ద్వారా తనదైన ముద్ర వేశాడు.

ఈరోజు మన తెలుగు చిత్ర పరిశ్రమ జరుపుకుంటున్న గద్దర్ తెలుగు ఫిలిం అవార్డుల ప్రధాన మహోత్సవానికి సినీ కళాకారులకు అందిస్తున్న అవార్డుని గద్దర్ చేయి, గద్దర్ డప్పు ని అద్భుత కళాకాండముగా చిత్రీకరించి మన ముందుకు తీసుకువచ్చిన మన సోదరుడు మన తెలంగాణ ముద్దుబిడ్డ ప్రముఖ అంతర్జాతీయ కళాకారుడు రామ్ నాయక్ గారికి అభినందనలు శుభాకాంక్షలు.

రామ్ నాయక్ అనేక అంతర్జాతీయ వేదికల మీద మన తెలుగు మన తెలంగాణ కళారంగాన్ని తన ఆర్ట్ ద్వారా ఈరోజు ఈ అవార్డులు మన చరిత్రకు మన సంస్కృతికి మన వారసత్వానికి ప్రత్యేక గా రూపొందించి ఈ అవార్డుల ప్రధానోత్సవానికి ఒక రూపాన్ని ఇచ్చినటువంటి రియల్ హీరో రామ్ నాయక్ గారిని మన ప్రపంచ పర్యావరణ సంస్థలు కీలకమైన వ్యక్తిగా ఉంటూ పర్యావరణ ఉద్యమానికి ప్రకృతిని కాపాడడానికి రామ్ నాయక్ విశేషమైన సేవలు అందిస్తున్నారు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ జాతీయస్థాయి అవార్డులను రూపొందించి కోట్లాదిమంది ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం , గౌరవాన్ని, కీర్తి ప్రతిష్టలను రామ్ నాయక్ సంపాదించాలని అభినందించారు .

రాబోవు రోజులలో మరిన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయి అవార్డులు రాంనాయక్ చేతిలో ప్రాణం పోసుకోవాలని తెలంగాణ తల్లి దీవెనలతోను ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## పెదోడీ ఇంటి కల సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్లు

### ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపనలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి...కొమ్మినేని సతీష్

సాక్ష్యం న్యూస్ జూన్ 18 దంతాలపల్లి ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెదోడీ ఇంటి కల సాకారం చేసే ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ దంతాలపల్లి మండలం దాట్ల గ్రామములో యస్సి బేడ బుడగ జంగం కులానికి చెందిన పేర్ల మహంకాలమ్మకి ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్ హాజరై కొబ్బరికాయ కొట్టి, పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి,డిప్యూటీ స్పీకర్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ కి జీవితాంతం రుణపడి ఉంటామని ప్రత్యేక స్వల్పకాలంలోనే గ్రామానికి 35లక్షల సీసీ రోడ్లు మంజూరు అయిపనులు కూడా పూర్తి చేశామన్నారు. యస్సి సబ్ ప్లాన్ సీ.ఆర్.ఆర్. కింద మరో 10 లక్షల రూపాయల సీసీ రోడ్లు పనులు త్వరలోనే జరుగుతాయన్నారు. అలాగే కోమటి కుంట చెరువు కట్టకు 8లక్షల రూపాయలతో గత ఆరునెలల క్రితం తాత్కాలిక పనులు చేశామని, ఇప్పుడు 23 లక్షలతో శాశ్వత పనులకు మంజూరు అయ్యాయని,10 లక్షల యస్.డి.యఫ్ నిధులతో స్కూల్ ప్రహరీ, టాయిలెట్స్, ఏడునర లక్షలతో ఐమాస్ట్ లైటింగ్స్ వేశామని తెలిపారు.ఇలా ఇందిరమ్మ ఇండ్లు, అభివృద్ధి పనులు కలిపి 18 నెలల్లోనే దాదాపు 3 కోట్ల రూపాయల విలువగల పనులు మంజూరు చేశామని తెలిపారు.ఇంకా భవిష్యత్తులోను డిప్యూటీ




కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీఎంపీటీసీ కొమ్మినేని సతీష్ మాట్లాడుతూ... డోర్నకల్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రునాయక్ సహకారం,కృషితో దాట్ల గ్రామంలో మొదటి విడతలో 40మంది అర్హులకు 2కోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని, త్వరలోనే రెండో విడతలో మరికొన్ని ఇండ్లులు రానున్నాయని తెలిపారు. ఇట్టి ఇండ్లు పూర్తి పారదర్శకంగా, అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు అందిస్తున్నామని సతీష్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరియు డాక్టర్ రామచంద్రు నాయక్ ఎమ్మెల్యేగా గెలిచిన 18 నెలల స్పీకర్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ సహకారంతో ఎక్కువ పనులు చేస్తామని తెలిపారు. కాబట్టి గ్రామ ప్రజలు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రెటరీ భూలక్ష్మి, మండల సీనియర్ నాయకులు మద్రు శ్రీనివాసరావు, పొడిశెట్టి వెంకట నారాయణ, మండల యూత్ ప్రధానకార్యదర్శి కాయిత శ్రీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షరీఫ్, బషీర్, యస్సి సెల్ అధ్యక్షుడు పోలేపంగు ఇద్దులు, చింత సంతోష్, జనార్దన్, నర్కుటి సాయి, పేర్ల రాజా, మిట్టగడుపుల వెంకన్న, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి హల్‌చల్

## బారికేడ్లు విసిరి..పోలీసులపై దురుసు ప్రవర్తన
## అంబటిని ఘాటుగా హెచ్చరించిన పోలీసులు

పల్నాడు,జూన్18(సాక్ష్యం): మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటనలో.. మాజీ మంత్రి అంబటి రాంబాబు రెచ్చిపోయారు. రోడ్డుపై అడ్డంగా ఉన్న బారికేడ్‌లను విసిరిపడేశారు. అంతేకాకుండా, అడ్డుకోబోయిన పోలీసులపై కూడా దౌర్జన్యంగా ప్రవర్తించారు. దీంతో డీఎస్పీ నాగేశ్వరరావు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తాట తీస్తామని హెచ్చరించారు. పిచ్చి వేశాలు వేస్తే అరెస్ట్ చేస్తామన్నారు. బారికేడ్‌లు తొలగింపుపై మండిపడిన డీఎస్పీ అంబటిపై చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ అధినేత జగన్ పల్నాడు పర్యటనలో ఆందోళనకర పరిస్థితులు కనిపించాయి. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేశారు. అంతేకాకుండా, ఆర్టీసీ బస్సుపై దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి అంబటి హల్‌చల్ చేశారు. బారికేడ్లను ఎత్తివేసి వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి ర్యాలీ చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. మాజీ మంత్రి, అతని సోదరుడు మురళి కలిసి రోడ్డుపై అడ్డంగా పెట్టి ఉన్న బారికేడ్‌లు విసిరిపడేశారు. వీరిని అడ్డుకోబోయిన పోలీసులపై అంబటి రాంబాబు దౌర్జన్యంగా ప్రవర్తించారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా ఏకంగా పోలీసులకే అంబటి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఆపై అంబటి సోదరులు బారికేడ్‌లు తొలగించి వైసీపీ కార్యకర్తలను ముందుకు పంపించారు. కాగా.. జగన్ రెడ్డి పల్నాడు పర్యటన మొత్తం అరాచకాలు, దౌర్జన్యాలతో ముందుకు సాగుతోంది. సత్తెన్నపల్లి పట్నంలో ఓ సీఐపై వైసీపీ మూకలు దౌర్జన్యం చేసి అతడిని నెట్టివేయగా.. మరోవైపు ఆర్టీసీ బస్సుపై జెండా కర్రలతో దాడి చేశారు. పల్నాడు, గుంటూరు జిల్లా సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద మాజీ మంత్రి హల్‌చల్ చేశారు. బారికేడ్లను తోసివేసి.. ఆంక్షలు విధించిన పోలీసులపై దౌర్జన్యం చేస్తూ వైసీపీ కేడర్‌ను సత్తెనపల్లి వైపు వెళ్లేలా వీరంగం సృష్టించారు. నిబంధనలకు విరుద్ధంగా అంబటి భారీ ర్యాలీగా రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రెచ్చిపోయిన అంబటి.. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను రోడ్డుపై నుంచి తోసిపడేశారు. జగన్ పల్నాడులోకి ప్రవేశించాక.. ఆయనతో పాటు వచ్చిన కార్యకర్తలు, కేడర్ వాహనాలను పల్నాడు వద్ద బార్డర్‌లో బారికేడ్లు పెట్టి నిలిపివేశారు. అదే రోడ్డులో వస్తున్న అంబటి రాంబాబు, అతని సోదరుడు అంబటి మురళి.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వారిద్దరినీ పంపిస్తామని పోలీసులు చెప్పినప్పటికీ బారికేడ్లను స్థానిక నేతలతో కలిసి సోదరులు ఇద్దరు బారికేడ్లను లాగిపడేస్తూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. నర్సరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావుకు పోలీసుల అంతు తేలుస్తాం అంటూ వార్నింగ్ ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం వైసీపీ చేపట్టిన వెన్నుపోటు దినోత్సవంలో కూడా పట్టాభిపురం సీఐపై కూడా అంబటి రాంబాబు ఇదే విధంగా దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. పోలీసుల పట్ల అంబటి రాంబాబు ప్రవర్తిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పోలీస్ ఆంక్షలు బేఖాతర్ చేసిన జగన్

## పల్నాడు పర్యటనలో అపశృతి
## కాన్వాయ్ ఢీకొని ఒకరు...సొమ్మసిల్లి మరొకరు మృతి
## జగన్ తీరుపై సర్వత్రా విమర్శలు

పల్నాడు,జూన్18(సాక్ష్యం): మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. జగన్ పర్యటనలో అపశృతి చోటు చేసుకుని ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందగా.. ఇప్పుడు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సత్తెనపల్లి కి చెందిన జయవర్దన్ రెడ్డిగా గుర్తించారు. జయవర్దన్ రెడ్డి సత్తెనపల్లిలో ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. అయితే క్లాక్ టవర్ వద్ద జగన్ రెడ్డి రాకతో ఒత్తిడి పెరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న జయవర్దన్ ఊపిరి ఆడక కిందపోయాడు. జగన్ కాన్వాయ్ వెళ్లాక వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గుర్తించి తోటి కార్యకర్తలు అతడిని ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. కాగా.. బుధవారం ఉదయం ఏటూకూరులో సింగయ్య అనే వృద్ధుడిని వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ ఢీకొట్టింది. దీంతో అతడు మృతిచెందాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు భారీ కాన్వాయ్‌తో జగన్ బయలుదేరగా.. ఏటుకూరు బైపాస్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడు సింగయ్యను జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సింగయ్య మృతి చెందాడు. అయితే వృద్ధుడిని ఢీకొన్న తర్వాత కూడా జగన్, వైసీపీ నేతలు పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. నిబంధనలకు విరుద్ధంగా వందలాది వాహనాలతో బలప్రదర్శన చేస్తూ జగన్ రెంటపాళ్ల వస్తుండగా.. ఇప్పటికి ఇద్దరు వ్యక్తులు మరణించారు. జగన్ తాడేపల్లి నుంచి సత్తెనపల్లి చేరుకుని రెంటపాళ్లకు వెళ్లకముందే ఇద్దరు చనిపోయిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జగన్ పర్యటనలో వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వందలాది వాహనాలతో, వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి చావులకు కారణం అవడంపై సత్తెనపల్లితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ప్రజలు జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మద్యం కేసులో కీలక పరిణామం

## చెవిరెడ్డి పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన పోలీసులు
## చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డిని ఏ39గా నమోదు

అమరావతి,జూన్18(సాక్ష్యం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ38గా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరును పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఇప్పుడు తాజాగా చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డిని ఏ39గా చేర్చుతూ బుధవారం కోర్టుకు మెమో పంపారు. మోహిత్ రెడ్డితో పాటు మరో మాజీ ఎంపీని కూడా నిందితుడిగా చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన డబ్బును చెవిరెడ్డి అందుకున్నట్టు సిట్ వద్ద ఆధారాలు ఉన్నాయి. మద్యం కమిషన్లను ఎన్నికల్లో అభ్యర్థులకు పంపిణీ చేశారని ఇప్పటికే సిట్ నిర్ధారించింది. ఈ డబ్బు అందుకున్న చెవిరెడ్డి ఆ మొత్తాన్ని కొంతమందికి పంపిణీ చేసినట్టు సిట్ వద్ద సమాచారం ఉంది. ఇందులో కొంత చంద్రగిరి నుంచి పోటీ చేసిన తన కుమారుడు మోహిత్ రెడ్డికి ఇచ్చినట్టు సిట్ గుర్తించింది. మరి కొంత డబ్బును గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మరో మాజీ ఎంపీకు ఇచ్చినట్టు సిట్ వద్ద ఆధారాలు ఉన్నాయి. ఆ మాజీ ఎంపీని కూడా సాయంత్రంలోపు ఎఫ్ఐఆర్‌లో చేర్చే అవకాశం ఉంది. కాగా.. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేష్ నాయుడును బెంగళూరులో సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వారిద్దరినీ విజయవాడ తీసుకువచ్చిన అధికారులు.. సిట్ కార్యాలయంలో ప్రశ్నిస్తున్నారు. బెంగళూరు నుంచి ప్రయాణం చేసి రావడంతో కొద్దిసేపు విశ్రాంతి ఇచ్చిన అనంతరం చెవిరెడ్డిపై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మరోవైపు చెవిరెడ్డి రెండో కుమారుడు విజయవాడలోని సిట్ కార్యాలయానికి వచ్చారు. న్యాయవాదులతో కలిసి సిట్ ఆఫీస్‌కు వచ్చారు హర్షిత్ రెడ్డి. అయితే న్యాయవాదులను మాత్రమే లోనికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చిన సిట్.. హర్షిత్ రెడ్డికి మాత్రం అనుమతి నిరాకరించారు. కాగా.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటి వరకు ఏడుగురిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, దిలీప్, చాణుక్య, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ అరెస్ట్ చేసి.. కస్టడీలోకి తీసుకుని విచారించింది కూడా.

# విద్యారంగంలో అనేక మార్పులు

**9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు**

**'వన్ క్లాస్ - వన్ టీచర్' విధానం అమలు**

**కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ**

**ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్**

**వరుసగా కేంద్రమంత్రులతో భేటీ**

**కర్నూలులో మైకోర్టు బెంచ్ కు సహకరించండి**

**అర్జున్ రామ్ మేఘవాల్‌తో చర్చించిన లోకేశ్**

**చిరాగ్ పాశ్వాన్‌తో పలు అంశాలపై చర్చ**

న్యూఢిల్లీ,జూన్18(సాక్ష్యం): విద్యారంగంలో అనేక మార్పులు తీసుకుని వస్తున్నామని, సంస్కరణలతో ప్రతి ఒక్కరికీ విద్యను అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యాప్రమాణాల మెరుగుదలకు 9,600 మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేసి, 'వన్ క్లాస్ – వన్ టీచర్' విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకొస్తున్నట్టు లోకేశ్ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కి వివరించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా ప్రమాణాల మెరుగుదలకు చేపడుతున్న సంస్కరణలను కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. 'లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాం. ఇందులో భాగంగా ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం అని వివరించారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175




లీప్ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం. 700 యూపీ స్కూళ్లను హైస్కూళ్లుగా అప్ గ్రేడ్ చేశాం. అకడమిక్, ఇన్ ఫ్రాస్టక్చర్ ఆధారంగా పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇస్తున్నాం.

ఎలాంటి రాజకీయం జోక్యం లేకుండా టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్ట్ తెచ్చి సీనియారిటీ ప్రాతిపదికన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను విజయవంతంగా పూర్తిచేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 125 ఆటిజం స్కూళ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నాం. విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వాములుగా చేసేందుకు జులై 5న రాష్ట్రవ్యాప్తంగా మెగా పేరెంట్స్ – టీచర్స్ మీట్ నిర్వహిస్తున్నాం. విద్యార్థుల పనితీరును వాట్సాప్ ద్వారా ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు తెలియజేస్తున్నాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనలో స్కూలు మేనేజ్ మెంట్ కమిటీలను భాగస్వాములను చేస్తున్నాం. విద్యారంగ అభివృద్ధికి సలహాల కోసం ప్రతివారం టీచర్స్ యూనియన్లు, ఉత్తమ ఉపాధ్యాయులతో సమావేశమవుతున్నాం' అని లోకేశ్ వివరించారు. జూలై 5న జరిగే మెగా పేరెంట్స్– టీచర్స్ మీట్ కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను ఆహ్వానించారు. ఆగస్టులో విద్యాశాఖ మంత్రుల కాంక్లేవ్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్‌కు అవకాశం ఇవ్వాలని లోకేశ్ కోరగా అందుకు ధర్మేంద్ర ప్రధాన్ అంగీకరించారు. దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ' రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరికని అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించండి. న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా త్వరితగతిన బెంచ్ ఏర్పాటుకు సహకరించాలి. రాష్ట్రంలోని కోర్టుల్లో జ్యుడిషియరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి సహకారం అందించండని కేంద్రమంత్రిని కోరారు. యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని లోకేశ్ కేంద్రమంత్రికి అందజేశారు. ఇకపోతే కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిశారు.. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ? రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను అన్నారు నారా లోకేష్? ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలకు లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ? ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తాం. తిరుపతి ట్రిపుల్ ఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఏపీకి వస్తున్నాను. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఈ సందర్భంగా చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ అందించారు..

# ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయింది

**రాష్ట్రంలో ఇప్పుడు రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది**

**రెంటపాళ్లలో నాగమల్లేశ్వర రావు కుటుంబానికి పరామర్శ**

**ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై జగన్ ఘాటు విమర్శలు**

పల్నాడు,జూన్18 :
ఏపీలో అభివృద్ధి, సంక్షేమం పక్కకుపోయి.. రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందని వైకాపా అధినేత జగన్ విమర్శించారు. అందుకు నిదర్శనం నాగమల్లేశ్వరావు ఘటనే అన్నారు. రెంటపాళ్ల నా పర్యటన అందుకు కారణం అన్నారు జగన్.. జిల్లా పర్యటనలో రెంటపాళ్ళ వెళ్లిన వైసీపీ అధినేత వైఎస్ జగన్న.. ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. పోలీసుల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న వైసీపీ నేత నాగమల్లేశ్వరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.. ఇక, నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యపై వివరిస్తూ.. రెంటపాళ్లలో నాగమల్లేశ్వరావు వైసీపీ నాయకుడు.. గ్రామ ఉప సర్పంచ్.. పోలింగ్ రోజునుంచి రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేశారు. వారికి అనుకూలంగా వున్నవారికి పోస్టింగ్ ఇప్పించుకున్నారు.. 2024 జూన్ లో కౌంటింగ్ రోజున తప్పుడు ఆరోపణలు చేసి నాగమల్లేశ్వరావు ను స్టేషన్ కు తీసుకెళ్ళారు.. ఫలితాలు వచ్చాక నాగమల్లేశ్వరావును ఊర్లోకి రావడానికి వీల్లేదని సీఐ రాజేష్ చెప్పారు.. కాల్చి చంపుతామని బెదిరించారు.. జూన్ 5 వరకూ స్టేషన్ లో ఉంచి అవమానించారు, బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నాగమల్లేశ్వరావు గుంటూరులో ఉన్న సోదరుడు ఆరోపించారు..పెదనెమలిపురికి చెందిన లక్ష్మీనారాయణ ప్రాణాలకోసం ఆసుపత్రిలో కొట్టుమిట్టాడు తున్నాడు.. సీఐ, ఎస్సై లక్ష్మీనారాయణ ను స్టేషన్ కు పిలిచి




ఇంటికి వెళ్లాడు.. అక్కడనుంచి తండ్రి వెంకటేశ్వర్లుకు ఫోన్ చేశాడు.. తనను పోలీసులు ఏ విధంగా వేధించింది చెప్పారని వెల్లడించారు వైఎస్ జగన్.. తన కొడుకును కాపాడుకునేందుకు కొడుకును ఆసుపత్రిలో చేర్పించారు.. నాగమల్లేశ్వరావుకు భార్య, కూతురు ఉంది. ఇప్పుడు వారికి ఏం సమాధానం చెబుతారు చంద్రబాబు అంటూ సీఎంను నిలదీశారు.. కులప్రస్తావన తీసుకొచ్చి ఒకమనిషి చావుకునకారణమయ్యారు.. ఏడాదిగా కుటుంబం విషాదంలో ఉంది.. నాగమల్లేశ్వరావు ఇంటిపై రాళ్లతో దాడి చేసిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారు..? నాగమల్లేశ్వరావు తండ్రి వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని వేధించారని మండిపడ్డారు జగన్.. రెండు నెలల తర్వాత డీఎస్పీ పిలిపించారు.. మీరు చట్టం కాపాడడానికి ఉన్నారా? లేదా? అని నిదీశారు.. కమ్మ పుటుక పుట్టావా అని అవమానించారు.. దీంతో, లక్ష్మీనారాయణ పురుగుమందుతాగి సూసైడ్ వీడియో తీసుకున్నారు.. తన చావుకు ఎవరు కారణమో అంతా చెప్పేశాడు.. నాగమల్లేశ్వరావు విషయంలో, లక్ష్మీనారాయణ విషయంలో చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? కమ్మవారు మా పార్టీలో ఉండకూడదా? అని ప్రశ్నించారు.. వ్యతిరేకంగా మాట్లాడితే వెంటాడి వేధించి చివరకుబప్రాణాలు తీసుకునేలా చెస్తారు.. ఏం పాపం చేశారని వారి ప్రాణాలు బలితీసుకున్నారు చంద్రబాబు అంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు ..



# హోంమంత్రి అమిత్‌షాతో లోకేశ్ భేటీ

న్యూఢిల్లీ,జూన్18:
ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా గడపుతున్నారు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.. 25 నిమిషాలకు పైగా సాగిన ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలతో పాటు.. తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను అమిత్‌షాకు వివరించారు నారా లోకేష్.. ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని.. విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేష్ ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు గారి సుదీర్ఘ పాలన అనుభవం ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు.. ఇక, అంతకుముందు, భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు నారా లోకేష్.. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో సాధించిన విజయాలు, అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాను. మరింత వేగవంతమైన అభివృద్ధికి మీ వంతు సహాయ, సహకారాలను అందించాలని కోరాను. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పగా, ఉపరాష్ట్రపతి ధన్కర్ గారు స్పందిస్తూ అధునాతన టెక్నాలజీని అందిపుచ్చు కోవడంలో సీఎం చంద్రబాబు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణ పనుల పురోగతిని వివరించాను. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశానికి గత 40ఏళ్లలో ఎప్పుడూ గెలవని మంగళగిరిని నేను ఎంచుకున్నానని చెప్పగా, తాను కూడా తొలిసారి పరిచయం లేని నియోజకవర్గాన్నే ఎంచుకుని పోరాడానని ధన్కర్ తెలిపారు.

# పెళ్లి చేసుకుందామని చెప్పి ప్రియురాలు హత్య

## గోవాకు తీసుకుకెళ్లి యువతిని హత్య చేసిన యువకుడు

పనాజి,జూన్18 :
పెళ్లి చేసుకొందామని గోవాకు తీసుకెళ్లి ఒక అమ్మాయిని ఆమె లవర్ చంపేశాడు. దక్షిణ గోవాలో తన ప్రియురాలిని హత్య చేసిన కేసులో 22 ఏళ్ల వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె మృతదేహాన్ని ప్రతాప్ నగర్ అటవీ ప్రాంతంలో లభించింది. వివాహం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ జంట బెంగళూర్ నుంచి గోవాకు వెళ్లినట్లు తెలుస్తోంది. కానీ, వీరి మధ్య వివాదం హత్యకు దారి తీసినట్లు తెలుస్తోంది. అరెస్టయిన వ్యక్తిని ఉత్తర బెంగళూర్ నివాసి సంజయ్ కెవిన్ ఎం గా గుర్తించారు. హత్యకు గురైన యువతిని 22 ఏళ్ల రోష్నీ మోసెస్ ఎంగా గుర్తించారు. వీరిద్దరు ఒకే ప్రాంతంలో నివసిస్తున్నారు. నేరం చేసిన తర్వాత సంజయ్ పారిపోయాడు. అయితే, హుబ్బల్లి పోలీసులు సాయంతో ఇతడిని అరెస్ట్ చేశారు. నిజానికి వీరు పెళ్లి చేసుకోవాలని గోవాకు వెళ్లారని, అయితే, ఏదో కారణం వల్ల వీరి ఇద్దరి మధ్య గొడవ ఏర్పడిందని, రెండు రోజుల తర్వాత సంజయ్ రోష్నిని చంపి మృతదేహాన్ని అడవిలో పారేసినట్లు పోలీసులు చెప్పారు. సోమవారం ఉదయం దక్షిన గోవాలోని ప్రతాప్ నగర్ అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని మహిళ మృతదేహం కనిపించడంతో ఈ హత్య వెలుగులోకి వచ్చింది. ఆమె గొంతు కోసం చంపినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. బాధితురాలి దగ్గర ఉన్న పర్సును స్వాధీనం చేసుకున్న పోలీసులు, అందులో ఉన్న బస్సు టికెట్ ఆధారంగా ప్రాథమిక ఆధారాలను సేకరించారు. టికెట్ ద్వారా చూస్తే మహిళ కర్ణాటక హుబ్బల్లి నుంచి బస్సు ఎక్కినట్లు తేలింది. రోష్నీ, సంజయ్ తో గత 5 ఏళ్లుగా రిలేషన్‌లో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు బస్సులో గోవాకు వెళ్లినట్లే తేలింది. ప్రయాణంలో వీరిద్దరి మధ్య గొడవ జరిగినట్లు తేలింది. ఆ తర్వాత దక్షిణ గోవాలోని పిలియం-ధర్బందోవా వద్ద బస్సు దిపోయారు. సంజయ్ రోష్నిని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి, అక్కడ గొంతు కోసం హత్య చేసి పారిపోయాడు. మృతదేహం దొరికిన 24 గంటల్లోనే నేరస్తుడిని పట్టుకున్నారు. రిలేషన్‌లో వివాదాలే హత్యకు కారణమని పోలీసులు తెలిపారు.

# ఉపరాష్ట్రపతి ధన్‌కడ్‌తో లోకేశ్ భేటీ

## మర్యాదపూర్వకంగానే కలిసినట్లు వెల్లడి

న్యూఢిల్లీ,జూన్18(సాక్ష్యం): ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్ హోంమంత్రి అమిత్ షా, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌లతో భేటి అయ్యారు. బుధవారం ఉదయం నుంచి దేశ రాజధాని ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ పర్యటన కొనసాగింది. ఉదయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌తో మంత్రి భేటీ అయ్యారు. అయితే మర్యాద పూర్వకంగానే ఉపరాష్ట్రపతిని కలిసినట్లు లోకేష్ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి.



అమరావతిలో నిర్మించ తలపెట్టిన అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు కొత్త భవనాల్లో కొన్నింటికి వైస్ ప్రెసిడెంట్‌తో శంకుస్థాపన చేయించాలని సీఎం చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఉపరాష్ట్రపతిని ఏపీకి రావాల్సిందిగా లోకేష్ ఆహ్వానించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మంత్రి లోకేష్‌తో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్, బైరెడ్డి శబరి.. ఉపరాష్ట్రపతిని కలిశారు. పలువురు కేంద్రమంత్రులతో లోకేష్ సమావేశం కానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీకానున్నారు. ఇది చాలా కీలకమైన సమావేశం. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌లో ఏపీకి చెందిన నేతల ఫోన్లు కూడా ట్యాప్ అయినట్లు సమాచారం. దీనిపై ప్రధానంగా కేంద్రమంత్రితో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీ లిక్కర్ కేసులో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర హోంమంత్రికి వివరించనున్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మాజీ సీఎం జగన్‌కు సంబంధించిన వ్యవహారాలపై ఎక్కువగా చర్చించి అవకాశం ఉన్నట్లు సమాచారం.

## జన్మదినం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం



కోదాడ,జూన్ 18: హంగు ఆర్భాటాలు లేకుండా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని దివ్యాంగుల, అనాథ పిల్లల నడుమ గరిడేపల్లి మండల కేంద్రంలోనీ పరెడ్డిగూడెం కు చెందిన లక్కమల్ల జానయ్య నాగమణి దంపతుల కుమార్తె తన్మయి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో బుధవారం దివ్యాంగులకు,అనాథలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి తన దాతృత్వం చాటుకున్నారు. అన్ని దానాల్లో కన్న అన్నదానం చాలా గొప్పదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వేల రూపాయలు ఖర్చుపెట్టి వృధా చేసే కన్నా అనాథ ఆశ్రమంలో ఉన్నటువంటి అనాధలకు ఒక పూట భోజనం ఏర్పాటు చేస్తే అది మహా పుణ్యం అని తన్మయి తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రాములు, సైదమ్మ, నాగయ్య, ఉమా ,రాజు, ఉష, వర్షిత్, లిషిత తదితరులు అనాధాశ్రమం ఇంచార్జ్ నర్మద, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో వీడ్కోలు సంబురాలు







కోదాడ జూన్ 18 (సాక్ష్యం) కోదాడ లోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో వీడ్గోలు సంబురాలు అంబరాన్ని అంటినాయి. కళాశాలలోని ఇంజనీరింగ్ సివిల్ విభాగం మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం విద్యార్థినులు, ఇంజనీరింగ్ పూర్తి చేసుకుంటున్న చివరి సంవత్సరం విద్యార్థి నులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించినారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ, విద్యార్థినులు ఉన్నత ఉద్యోగాలు సాధించి, కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావలన్నారు. కళాశాల డైరెక్టర్, డాక్టర్ సీహెచ్ నాగార్జున రావు, సివిల్ విభాగాధిపతి జనార్దన్, ఎలక్టికల్ విభాగాదిపతి శివాజి, రమేష్, నరేష్ రెడ్డి, స్రవంతి అధ్యాపకులు పాల్గొన్నారు.

## పరిపాలనా సౌలభ్యం కోసం మరో ఎంపీటీసీ స్థానం పెంచాలి



చిట్యాల జూన్ 18(సాక్ష్యం) పరిపాలన సౌలభ్యం ప్రజలకు త్వరితగతిన అందించే సేవలను దృష్టిలో పెట్టుకొని పెద్దకాపర్తి గ్రామంలో ఎంపీటీసీ స్థానాలను పెంచాలని మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి కి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో 7500 పైబడి జనాభా 4400 పైగా ఓటర్ల సంఖ్య ఉన్నదని ఇప్పుడున్న ఒక్క ఎంపిటిసి స్థానంతో ప్రజలకు కావలసిన సేవలను త్వరితగతిన అందించడం ఇబ్బందిగా ఉన్నదని పరిపాలన వికేంద్రీకరణ కోసం మరొక ఎంపీటీసీ స్థానం అవసరం ఉన్నది కాబట్టి జనాభా ఓటర్ల ప్రాతిపదికన మరొక ఎంపిటిసి స్థానాన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. కాటం వెంట పెద్దకాపర్తి ఉపసర్పంచ్ రాచమల్ల జానయ్య, సాగర్ల నాగరాజు యాదవ్, అద్దెల లింగారెడ్డి, ఆవుల సుందర్ తదితరులున్నారు.

## కార్మికుల సంక్షేమం కేవీపిఎస్ ద్యేయం అందరి సమిష్టి కృషి వల్లే అఖండ విజయం



సాక్ష్యం న్యూస్ సదాశివపేట సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పెద్దాపూర్ ఎం ఆర్ ఎఫ్ కార్మికుల ఆధ్వర్యంలో ఘన సన్మానం ఎం ఆర్ ఎఫ్ కె వీ పి ఎస్ కార్మికసంఘం అధ్యక్షులు కొత్త గొల్ల శేఖర్ కార్మికుల సంక్షేమం కోసం నిరంతర%శీ% పోరాటం చేయు ఏకైయిక కార్మిక సంఘం కె విపి ఎస్ కార్మిక సంఘం అధ్యక్షులు కొత్త గొల్ల శేఖర్ అన్నారు. మంగళవారం పెద్దాపూర్ ఆర్ ఆర్ ఆర్ వెంచర్ లో ఎం ఆర్ ఎఫ్ కార్మికులు సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయాన మాట్లాడుతూ ఎం ఆర్ ఎఫ్ పరిశ్రమ లో ఎనిమిది కార్మిక యూనియన్ సంఘాలు ఒక్కటాయి గెలుపు కోసం పోరాటం చేసిన కార్మికులు కె వీ పి ఎస్ టైగర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. పేర్కొన్నారు. పరిశ్రమ స్థాపి%శీ%చిన నాటి నుంచి కార్మికుల హక్కుల సాధన కోసం కె వీ పి ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. ఎం ఆర్ ఎఫ్ పరిశ్రమ లో కార్మికులు నిరంతరం తమ రక్తం దార పోసి పరిశ్రమను లాభాల బాట పట్టిస్తున్నారని తెలిపారు. ఇప్పటి కార్మికులు పనికి తగిన వేతనాలు అందడటం లేదని అన్నారు. కార్మికులు హక్కుల కోస%శీ% మంచి వేతనాలు మంచి జీతాల కొస%శీ% నిరంతరం శ్రమిస్తనని పేర్కొన్నారు. ప్రతి బెనిఫిట్స్ అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్మికులు ఎలాంటి అపోహలకు లోను కావొద్దని సూచి%శీ%చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రైతులు భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ఆర్డీఓ సూర్యనారాయణ



కోదాడ జూన్ 18 (సాక్ష్యం) రైతులు భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. బుధవారం పట్టణంలో జరిగిన రెవిన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, తహశీల్దార్ వాజిద్ అలీ, ఆర్ఐ రాజేష్, జగదీష్, రైతులు పాల్గొన్నారు.

## అవధులు లేని ఆనందంలో అన్నదాత

రైతుల ఖాతాలలో వానాకాలం
పంట పెట్టుబడి నిధులు జమ
జిల్లాలోని 2,25,490 మంది రైతుల ఖాతాలలో
రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ
రైతు భరోసాతో అన్నదాతకు
ఆదరువు కల్పించిన ప్రభుత్వం
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) మెదక్ జిల్లా : వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన మెదక్ జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. వానాకాలం 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో అర్హులైన అందరి రైతులకు నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 2,25,485 మంది రైతుల ఖాతాలలో రూ.134.43 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. మిగతా రైతులకు కూడా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కాగా, ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతుల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. DBT Failure అయిన వారు మరలా వారికి సంబంధించిన మండల వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి సంప్రదించగలరు. జూన్ -5 లోపు కొత్తగా పట్టా పుస్తకం వచ్చినవారు వారి పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం తీసుకొని సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయంకు వెళ్ళి జూన్ -20 లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

## ఈరవెన్ను, శాతపురం గ్రామాలలో సిఆర్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం





జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ : జూన్ 18 జనగామ జిల్లా పాలకుర్తి మండల పరిధిలోని ఈరవెన్ను, శాతపురం, గ్రామాలలో సిఆర్ఆర్ నిధుల ద్వారా మంజూరైన నిధులతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాల్లో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమిపూజ శంకుస్థాపన నిర్వహించారు. ఈరవెన్ను గ్రామానికి %- ₹%15 లక్షలు, శాతపురం గ్రామానికి %- ₹%15 లక్షలు, మొత్తం 30 లక్షల రూ మంజూరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ప్రతి గ్రామానికి తగిన మౌలిక వసతులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. రహదారులు, మురుగు కాలువలు గ్రామ అభివృద్ధికి ప్రాతినిధ్యం వహిస్తాయి. సిఆర్ఆర్ నిధుల ద్వారా ఇవే లక్ష్యంగా ఈ పనులు చేపట్టాం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించాను. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ప్రయత్నిస్తున్నాను, అని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామస్థులు తమ గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు..

## కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన రిట్రీట్ కాలనీ సభ్యులు







అల్వాల్ సర్కిల్ జూన్ 18 (సాక్ష్యం న్యూస్) అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి రిట్రీట్ కాలనీ సభ్యుల ఆహ్వాన మేరకు జిహెచ్ఎంసి అఫీషియల్స్ ఈ ఈ శ్రీకాంత్, డి ఈ ప్రశాంతి, ఏఈ వరుణ్ లతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. రత్నాదీప్ సూపర్ మార్కెట్ సమీపంలో నాలపై అక్ర నిర్మాణాలు, బాక్స్ డ్రైన్ కాలనీ నుండి కాకుండా నేరుగా నాళాలోకి మళ్ళించారనీ వీటిపై చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ ను కాలనీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చేయాలని జిహెచ్ఎంసి ఈ. ఈ., డి. ఈ., ఏ. ఈ. లను కోరారు.కార్యక్రమంలో రామారావు, చందు, అరుణ్, సాజిద్, యాదగిరి, ప్రశాంత్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ ఫిర్యాదుదారురాల పట్ల స్పందించిన సిపి



ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ (18): జిల్లా బాధ్యతలు ఎన్ని ఉన్నా ఫిర్యాదు దారుల పట్ల స్పందించి వారిసమస్యనుపరిష్కరించడంలో నిజాంబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వ్యవహరిస్తున్న తీరునుపలువురుఅభినందిస్తున్నారు. బుధవారం సిపి క్యాంపు కార్యాలయానికి వచ్చిన వృద్ధ ఫిర్యాదుదారుని పట్ల తాను ముఖ్యమైన పనిమీద వెళుతున్నప్పటికీ తన వాహనాన్ని ఆపి ఆ వృద్ధ మహిళ సమస్యను విని వెంటనే సంబంధిత అధికా రులకు ఆదేశించడం హర్షనీయం. వివరాలలోకి వెళితే బుధ వారంసాయంత్రం సమయంలో అప్పుడే అటువైపు నుంచి క్యాంపు కార్యాలయానికి వస్తున్న లినిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య, ఐపీఎస్ అట్టి వృద్ధిరాలిని చూసి తన కారులో నుంచి దిగి త్వరితగతిన ఆ వృద్ధ ఫిర్యాదుదారురాలు వద్దకు వెళ్లి ఆమె ఫిర్యాదును తీసుకొని ఆమె సమస్యను క్షుణ్ణంగా వినడం జరిగింది.ఆ వృద్ధురాలు పేరు యాదమ్మ, ఆర్మూర్ ప్రాంతానికి చెందిన వృద్ధురాలిగా తెలిపినది. ఆమెపై పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని తమ సమీప బంధువులు దాడి చేశారని తెలియజేసింది. ఈ వృద్ధురాలి సమస్యని త్వరితగతిన పరిష్కరించాలని ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ కుఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు వచ్చే సంవత్సరం పూర్తి లక్ష్యాలు



మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 18 జూన్ సాధించడానికి చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్అన్నారు.వచ్చే వార్షిక సంవత్సరానికి ( 6517.51 ) కోట్ల రూపాయలతో జిల్లా వార్షిక రుణప్రణాళికను నిర్ణయిస్తూ జిల్లా వార్షిక రుణప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సమావేశ హాలులో సంబంధిత శాఖల అధికారులు బ్యాంకు మేనేజర్స్, వివిధ బ్యాంక్ కంట్రోలర్ తో బ్యాంకుల రుణవితరణ మరియు బ్యాంకు లింకేజీకి ఉన్న ప్రభుత్వ పథకాలపై డీసీసీ / డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకం జిల్లాలో స్వయం ఉపాధి, రంగాలలో లక్ష్యాలు నిర్దేశించుకుని రుణాలు అందించాలనితెలిపారు. వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతాంగానికి లోన్స్ మంజూరు చేయాలన్నారు .కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు అధిక మొత్తంలో రుణాలు అందించి తోడ్పాటున అందించాలన్నారు..జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక 2024-25 ప్రకారం వివిధ రంగాలలో %=ం%. 5857 కోట్లు రుణాల లక్ష్యం ఉండగా, %=ం%. 4366.84 కోట్లు (74.55%) రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.. ఇందులో వ్యవసాయతర రుణాల లక్ష్యం %=ం%.3647.75 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో %=ం%. 2857.75 కోట్లు (78.34%) మంజూరు చేయటం జరిగింది. పంట రుణాల లక్ష్యం %=ం% 2267.25 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో %=ం%. 1603.80 కోట్లు (70.74%) మంజూరు చేయటం జరిగిందని చెప్పారు. ప్రణాళిక ప్రకారం ఋణాలు మంజూరు చేయడంలో చొరవ చూపుతున్న బ్యాంకర్స్ ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో 2025-26 వార్షిక ఋణ ప్రణాళిక ను ఆవిష్కరించారు.మొత్తం జిల్లా వార్షిక ఋణ ప్రణాళిక 2025-26 కు %=ం%: 6517.51 కోట్లు కేటాయించగా, పంట రుణాలు %=ం%: 1977.46 కోట్లు, వ్యవసాయ రుణాలు %=ం%: 3971.05 కోట్లు, ప్రాధాన్యత రంగానికి %=ం%: 5481.60 కోట్లు గా కేటాయించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ,%ణ=ణూ% - శ్రీ శ్రీనివాస్ గారు, ఎల్ డి యం - శ్రీ నరసింహ మూర్తి, డీడీఎం నాబార్డ్ - శ్రీ కృష్ణ తేజ, ఎల్డిఓ ఆర్బీఐ - శ్రావ్య , వివిధ వాణిజ్య, సహకార మరియు %==దీ% బ్యాంకుల కంట్రోలర్స్, బ్రాంచ్ మేనేజర్ లు, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## రైతు భరోసా అందించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన బండారి గంగాధర్

సాక్ష్యం న్యూస్ ,శివంపేట. వానకాలం పంట రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలో రైతు భరోసా రైతులకు 1.ఎకరాకు 6000 చొప్పున రైతుల ఖాతాలో ఈరోజు వరకు 4 ఎకరాలలోపు రైతు ఖాతాలో పెట్టుబడి సహాయం ఆర్థిక సహాయాన్ని అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన మెదక్ జిల్లా ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేసిన ప్రభుత్వంగా ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎంతో సమన్వయంగా గత ప్రభుత్వంలో చేయలేని విధంగా ఈ ప్రభుత్వంలో ఎంతో మేలు ప్రజలకు జరుగుతుందని అన్నారు.



## గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం
# జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

- జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య కోశాధికారి మేకల మధు
- జీఎంపీఎస్ జిల్లా మహాసభల కరపత్రాల ఆవిష్కరణ



**సాక్ష్యం న్యూస్ తొర్రూరు జూన్ 18** గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను సంఘం నాయకులు సభ్యులు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిఎంపిఎస్ తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, మండల కోశాధికారి మేకల మధు లు పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండలం మడూరు గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా 3వ సభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎద్దు ఐలయ్య, మేకల మధు లు సంయుక్తంగా మాట్లాడుతూ గొల్ల కురుపాలకు గొర్రెల పంపిణీ చేస్తానని గత కెసిఆర్ ప్రభుత్వం ఒక విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసినందుకే గత కెసిఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలోనే నడిచి గొల్ల కురుమల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఓడెక్కేదాకా ఓడ మల్లన్న ఒడెక్లినంక బోడి మల్లన్న అనే రీతిగా ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి ఎన్నికలలో ఇచ్చిన హామీ గొల్ల కురుమలకు రెండో విడతగా 2 లక్షల రూపాయల నగదును లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లో వేస్తానన్న హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొల్ల కురుమలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు. ఈనెల 22 ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న 3వ మహాసభలను గొర్ల కాపర్లు గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు గజ్జి యాకయ్య, తోకల మల్లయ్య, జీ. నర్సయ్య, మందపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

---

### ఎమ్మెల్సీ అంజిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన స్టేట్ బిజెపి
# కౌన్సిలర్ నెంబర్ కొండల్ రావు



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకన్నగారి కొండల్ రావు శాలువా కప్పి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం కొండల్ రావు మాట్లాడుతూ శివ్వంపేట మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది అని అన్నారు.దానికి అంజిరెడ్డి తనవంతు సహకారాన్ని అందిస్తానని తెలియజేశారు అని అన్నారు.

---

## న్యాయస్థానానికి శాశ్వత
# భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలి

- వైద్య చికిత్స కేంద్రం, కార్ షెడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యంఆర్ సునీత








**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 సాక్ష్యం న్యూస్** వనపర్తి జిల్లాలో నూతన న్యాయస్థాన భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి యం.ఆర్. సునీత జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను కోరారు. బుధవారం ఉదయం జిల్లా న్యాయస్థానం కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మూడు కార్ పార్కింగ్ షెడ్లు, రెండవ అదనపు కోర్టు హాల్, వైద్య చికిత్సా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్, ఇతర ప్రధాన న్యాయమూర్తులతో కలిసి జిల్లా సెషన్స్ జడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి మాట్లాడుతూ న్యాయస్థానం ప్రాంగణంలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం చాలా అవసరమని, కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు, ఇతర సిబ్బందికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అడిగిన వెంటనే వైద్య చికిత్స కేంద్రం, కార్ షెడ్లు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లా న్యాయస్థానానికి నూతన శాశ్వత భవనం నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. బార్ కౌన్సిల్ అధ్యక్ష బాధ్యతకు తీసుకొని న్యాయస్థానంలో అవసరమున్న ఒక్కొక్క సమస్యలను పరిష్కరిస్తున్నందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. కిరణ్ కుమార్ వారి బృందానికి అభినందనలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోడానికి ముందస్తు వైద్య పరీక్షలు ఎంతో అవసరం అవుతాయని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల రోగాల బారిన పడకుండా చేసుకోవచ్చన్నారు. హెచ్.బి 1, లిపిడ్ ప్రొఫైల్ వంటి వైద్య పరీక్షలు ముందస్తుగా చేయించుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. న్యాయస్థానం ఆవరణలో వైద్య చికిత్సా కేంద్రం ఉండటం ఎంతో అవసరమని అదేవిధంగా న్యాయస్థానం ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనలు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇతర ఏ అవసరాలు ఉన్నా తప్పకుండా పరిష్కరిస్తామని తెలియజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ కోర్టు ప్రాంగణంలో కార్ పార్కింగ్ షెడ్లు నిర్మించుకునేందుకు అడిగిన వెంటనే రూ. 5 లక్షలు మంజూరు చేయడం, వైద్య చికిత్సా కేంద్రం ఏర్పాటు చేసి మంచి సీనియర్ వైద్యులు, సిబ్బందిని నియమించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్ పార్కింగ్ ప్రాంతంలో సి.సి. రోడ్డు వేసుకునేందుకు మరో 5 లక్షలు మంజూరు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సెల్ న్యాయమూర్తి రజనీ,ఇతర ప్రధాన న్యాయమూర్తులు కలార్చన, కవిత, శ్రీలత, బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి

- నమ్మకద్రోహులకు పార్టీలో స్థానం లేదు
- స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి
- ఉమ్మడి పెబ్బేరు మండల ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 సాక్ష్యం న్యూస్**కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నివాసంలో బుధవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలను వివరించారు. గ్రామ నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకోవాలను అనుసరించాల్సిన వ్యూహాలను తెలిపారు. గ్రామాల నాయకులను, కార్యకర్తలను ఎన్నికల కోసం కార్యోన్ముఖులను చేయాలని ఆదేశించారు. ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలని అన్నారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మండల అధ్యక్షులు వనం రాములు, వెంకటస్వామి, కర్రెస్వామి, రంగాపురం కృష్ణారెడ్డి, పెద్దింటి వెంకటేష్, దిలీప్ రెడ్డి, జగన్నాథం నాయుడు, పృథ్వీనాథ్, ఎం.రాజశేఖర్, మాధవ్ రెడ్డి, సత్యారెడ్డి, ఎల్లారెడ్డి, యాపర్ల ఆనంద్, వడ్డే ఈశ్వర్, గోవిందు నాయుడు, వడ్డే రమేష్, పరమేశ్ నాయి, చిట్యాల రాము, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

## భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ భారతి
# రెవెన్యూ సదస్సులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి







**మహబూబ్ నగర్ జూన్ 18 సాక్ష్యం న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. జూన్ 20 వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో గ్రామాలకు రెవిన్యూ అధికారులు వస్తారని పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకు అన్ని ఆధారాలతో రెవిన్యూ సదస్సులలో రైతులు ధరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బుధవారం నవాబ్ పేట మండలం కొల్లూరు గ్రామం లో, దేవరకద్ర మండల కేంద్రంలో జరుగుతున్న రెవిన్యూ సదస్సులల కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం రైతులకి ఎంతగానో మేలు జరుగుతుందని, రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో విచారించి నిర్దేశిత గడువు లోగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

**పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

దేవరకద్ర మండల కేంద్రం లో రైతు సదస్సు లో పాల్గొన్న అనంతరం సమీపం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం చేశారా? ఈరోజు ఏమి పెట్టారు? గుడ్డు పెట్టారా?భోజనం ఎలా ఉంది అని కలెక్టర్ విద్యార్థులను అడిగారుభోజనం బాగుంది గుడ్డు కూడా పెట్టారు అని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. పుస్తకాలు వచ్చాయా అని విద్యార్థులను అడిగారు వచ్చాయి మేడం అని విద్యార్థులు చెప్పారు. పాఠ్య పుస్తకాలు తీసుకురమ్మని చెప్పి 4 వ తరగతి విద్యార్థినిలచే తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యాంశాలు చదివించి పఠనా నైపుణ్యాలు పరీక్షించారు. పాఠశాలలు ప్రారంభం కాగానే మూడు వారాల పాటు సంసిద్ధత లో బాగంగా విద్యార్థులకు చదవడం, రాయడం, ప్రాథమిక గణిత భావనలు బోధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి లో ఉన్న నైపుణ్యాలు వెలికి తీయాలని అన్నారు. ప్రైమరీ తరగతి నుండి విద్యార్థులు బాగా చదివేలా శ్రద్ధ వహించాలని అన్నారు. యూనిఫాంలు వచ్చాయా అని అడిగారు. ఈ రోజు యూనిఫాం చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ లు, రెవెన్యూ అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

---

# ఇందిరమ్మ లబ్ధిదారులతో గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయించాలి

- పారిశుద్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జూన్ 18 సాక్ష్యం న్యూస్** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులతో గ్రౌండింగ్ ప్రక్రియ పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీఒ లు, పంచాయతీ సెక్రటరీలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్లు, పారిశుధ్యం, ఉపాధి హామీ పై సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలో కొల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాలు తప్ప అన్ని మున్సిపాలిటీలు, మండలాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించి నిర్మాణ మంజూరు పత్రాలు సైతం జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 6700 ఇందిరమ్మ ఇళ్లకు గాను ఇప్పటివరకు కేవలం 594 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గ్రౌండింగ్ లో చాలా వెనకబడిపోయామని తెలిపారు. రేపు ఆయా మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతుల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పొందిన లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించాలని, సమావేశంలో ఇల్లు గ్రౌండింగ్ చేసేందుకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 400 - 600 చదరపు ఫీట్లలో మాత్రమే ఇల్లు నిర్మించుకోవాలని, వెంటనే ముగ్గులు పోసి జియో ట్యాగింగ్ ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే లబ్ధిదారులను మండలములోని మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించాలని సూచించారు. ఇల్లు పూర్తి చేసేందుకు దశల వారీగా రూ. 5 లక్షలు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇవ్వడం జరుగుతుందని కేవలం ఇసుక రవాణ ఛార్జీలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. రేపటి నుండి రోజువారీగా గ్రౌండింగ్ రిపోర్ట్ పంపించాలని ఆదేశించారు. పారిశుధ్యంగ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడ పత్రిక ఇంటింటికి ఇవ్వాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, నిలువనీరు లేకుండా చూసుకోవాలన్నారు. నిలువనీరు కుంటలు ఉంటే ఆయిల్ బాల్, గాంబియా చేపలు వదలాలని సూచించారు. హొటల్లో పనిచేసే వంటమనుషులకు జ్వరం పరీక్షలు చేయించాలన్నారు.హరిత వనోత్సవంగ్రామాల్లో మొక్కలు ఎక్కడెక్కడ నాటనున్నారో ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. వచ్చే 15 రోజుల్లో గుంతలు పూర్తి చేసి మొక్కలు నేయడం ప్రారంభించాలన్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయాలన్నారు. గ్రామ రోడ్డుకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్ చేయించాలన్నారు. నాటిన మొక్కలు బతికేవిధంగా చూడాలని, మొక్కలు నాటక ముందు నాటిన తర్వాత ఫోటోలు తీసుకోవాలని సూచించారు.ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన ఈ రెండు స్కీమ్ లు చాలా తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, గ్రామంలోని అధికారులు, పారిశుధ్య కార్మికులు, ఇతర సిబ్బంది, ప్రజలందరికీ బీమా చేయించాలని ఆదేశించారు. బ్యాంక్ కరస్పాండెంట్ లు షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లోకి వస్తారని, గ్రామంలో ముందురోజు టామ్ టామ్ చేయించి బీమా చేయించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం జూన్ లో రెన్యువల్ చేయించాలన్నారు. అంగన్వాడి భవనం మంజూరు అయిన గ్రామాల్లో భవనం నిర్మాణానికి స్థలం గుర్తించి అప్పగించాలని ఆదేశించారు. ఉపాధి హామీ ద్వారా 12 లక్షల వ్యయంతో అంగన్వాడి భవనం నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. డీఆర్డిఒ ఉమాదేవి, పంచాయతీరాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, డి.పి. ఒ రఘునాథ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎల్డియం శివకుమార్, అసిస్టెంట్ ఎల్ డి.యం సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలో చేరికకు జిల్లా స్థాయికి ఎంపిక







**మల్దకల్ జూన్ 18సాక్ష్యం న్యూస్** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు గురువారం తెలంగాణ ప్రభుత్వ క్రీడ పాఠశాలలో ఎంపికలలో భాగంగా మల్దకల్ మండల స్థాయి నుంచి 9 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది.జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి జి సురేష్ గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సురేష్,జోగులాంబ గద్వాల జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జితేందర్,ఫిజికల్ డైరెక్టర్లు రజనీకాంత్,రత్నమాల,సుహాసిని, ఆనంద్,ఫుట్బాల్ కోచ్ విజయ్,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,లక్ష్మి, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు రోజుల టెస్టులకి ఐసీసీ గ్రీన్ సిగ్నల్

నాలుగు రోజుల టెస్టులకు ఐసీసీ పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. అయితే ఇది 2025–27 ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ నుంచి కాకుండా 2027–29 డబ్ల్యూటీసీ నుంచి అమలవుతుందని తెలుస్తోంది. అయితే చిన్న దేశాలకు లబ్ధి చేకూర్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే పెద్ద దేశాలైన ఇండియా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మాత్రం ఎప్పటి మాదిరిగానే ఐదు రోజుల టెస్టులను ఆడేందుకు ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. గతవారం జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్ సందర్భంగా నాలుగు రోజుల టెస్టులపై చర్చ జరగగా, దీనికి సూత్రప్రాయంగా ఐసీసీ చైర్మన్ జై షా అంగీకరించినట్లు సమాచారం. నిజానికి చాలాకాలంగా నాలుగు రోజుల టెస్టులపై చర్చ జరుగుతోంది. చాలా బోర్డులు దీనిపై ఐసీసీపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అయితే మరో రెండేళ్లలో నాలుగు రోజుల టెస్టులు



సాకరమయ్యేందుకు అవకాశమున్నట్లు సమాచారం. నాలుగు రోజుల టెస్టుల ద్వారా చాలా తక్కువ సమయంలో ఎక్కువ టెస్టులు ఆడేందుకు చిన్న దేశాలకు ఉపయుక్తంగా ఉంటుందని ఐసీసీ భావిస్తోంది. నిజానికి పెద్ద దేశాలు మినహా చిన్న దేశాలు ఆడుతున్నప్పుడు, టెస్టులు మూడు, నాలుగు రోజుల్లోనే ముగిసి పోతున్నాయి. అలాగే ఆర్థికంగానూ ఐదు రోజుల పాటు టెస్టులను నిర్వహించడం కొన్ని చిన్న బోర్డులకు తలకు మించిన భారంగా మారుతోంది. అందుకే నాలుగు రోజుల టెస్టులకు డిమాండ్ చేశాయి. తాజా డబ్ల్యూటీసీ చాంపియన్ సౌతాఫ్రికా కూడా నాలుగు రోజుల టెస్టుల కోసం పట్టు పట్టినట్లు సమాచారం. ఇక 2017లోనే నాలుగు రోజుల టెస్టులను ప్రయోగాత్మకంగా ఆమోదం లభించింది. గతనెలలో జింబాబ్వేతో ఇంగ్లాండ్ నాలుగు రోజుల టెస్టు ఆడగా, 2019, 2023లో ఐర్లాండ్ తోనూ ఇంగ్లీష్ జట్టు నాలుగు రోజుల టెస్టులో తలపడింది. మరోవైపు నాలుగు రోజుల టెస్టులపై గతంలో కొన్ని విమర్శలు వచ్చాయి. భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఈ విధానానికి ససేమిరా అన్నాడు. టెస్టులు ఐదు రోజుల పాటు సాగాలని గళం విప్పాడు. ఇక 2025–27 ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ మంగళవారమే ప్రారంభమైంది. శ్రీలంక–బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టుతో ఈ సైకిల్ స్టార్ట్ అయింది. ఈ సైకిల్లో మొత్తం 27 టెస్టు సిరీస్ లు జరుగుతాయి. అందులో 17 సిరీస్ లు రెండు టెస్టులవి కాగా, మూడు టెస్టుల సిరీస్ లు ఆరున్నాయి.
ఇక ఇంగ్లాండ్, ఇండియా, ఆస్ట్రేలియా మాత్రమే పరస్పరం ఐదు టెస్టుల సిరీస్ మ్యాచ్ లు ఆడుతున్నాయి. ఇక గతవారం జరిగిన 2023–25 డబ్ల్యూటీసీ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించిన సౌతాఫ్రికా 27 ఏళ్ల తర్వాత తొలి ఐసీసీ టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే.

## పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్

### భారత్– ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ కు ఎంపిక

టీమ్ఇండియా యంగ్ పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్ దక్కింది. అతడు ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. భారత్ జట్టులో అతడిని చేర్చుతున్నట్లు బీసీసీఐ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ఓ పోస్ట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు కోసం హర్షిత్ రానా టీమ్ఇండియాతో చేరనున్నాడు' అని ట్వీట్ చేసింది. అయితే



ఇటీవల ఇండియా ఏ జట్టుకు ఎంపికైన హర్షిత్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లోనే ఉన్నాడు. అక్కడ ఇండియా ఏ తరపున ఆడిన రాణాను బీసీసీఐ తిరిగి భారత్‌కు పంపలేదు. అలాగే వర్క్ లోడ్ కారణంగా బుమ్రా ఆడని మ్యాచ్ ల్లో హర్షిత్ బరిలో దిగే ఛాన్స్ ఉంది. కాగా, హర్షిత్ గతేడాది ఆస్ట్రేలియా సిరీస్‌లో టెస్టు అరంగేట్రం చేశాడు. కానీ ఆ సిరీస్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. 2 మ్యాచ్‌ల్లో నాలుగే వికెట్లు పడగొట్టాడు.

తొలి టెస్టుకు భారత జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా
భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు : షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్



## కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడు

### గిల్‌పై జోస్ బట్లర్ ప్రశంసల జల్లు

టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల నైపుణ్యాలు ఒక్కటైతే శుభ్‌మన్ గిల్ అని కొనియాడాడు. కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడని అభిప్రాయపడ్డాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. అయితే కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో మాట్లాడిన బట్లర్.. శుభ్‌మన్ గిల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. మాట్లాడేటప్పుడు అతను చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు. కానీ మైదానంలో దూకుడుగా ఉంటాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మన్ గిల్ అనేది నా అభిప్రాయం. అతను ఈ ఇద్దరి దిగ్గజాల నుంచి ఎంతో నేర్చుకున్నాడు. కానీ చాలా వరకు తన ఆటపై సొంత ముద్ర వేసుకున్నాడు.టెస్ట్ క్రికెట్‌లో సారథ్యం వహించడం అంటే దేశంలో మూడో లేదా నాలుగో వ్యక్తికి దక్కే అత్యంత ప్రభావవంతమైన హోదా లాంటిది. శుభ్‌మన్ గిల్ క్రీజులో ఉన్నప్పుడు బ్యాటర్‌గా ఉండాలని కోరుకుంటాడు. ఆ తర్వాతే అతను తన కెప్టెన్సీపై ఫోకస్ పెడుతాడు. బ్యాటింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడి తీసుకోడు. రెండు పాత్రలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తాడు.ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చూసి అవాక్కయ్యాను. వయసులో నా కంటే అతను 20 ఏళ్లు చిన్నవాడు. కానీ అతను తన బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేశాడు. 35 బంతుల్లో సెంచరీ చేశాడు.'అని ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో స్టువర్ట్ బ్రాడ్ చెప్పుకొచ్చాడు.

## వన్డేల్లో కొత్త కెప్టెన్‌ను బీసీసీఐ నియమించే అవకాశం

రోహిత్ శర్మ ఇటీవల టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతకుముందు2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో టీం ఇండియా ఓటమి తర్వాత రోహిత్ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడం ప్రతికూల ప్రభావం చూపనుంది. తాజాగా వన్డే క్రికెట్ నుంచి కూడా రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ వన్డే ఫార్మాట్లో రోహిత్ శర్మ కొనసాగినా కెప్టెన్సీ మార్పు జరిగే అవకాశం ఉందని ప్రచారం జోరందుకుంది. భారత క్రికెట్ నియంత్రణ



బోర్డురోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ ఆటగాళ్లకు బాధ్యత అప్పగించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ రోహిత్ శర్మ ఈ 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి రిటైర్ అయితే, వన్డేల్లో భారత జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారో చూడాలి. భారత వన్డే జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ కొనసాగుతున్నాడు. ఇటీవల టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఒకవేళ వన్డేల నుంచి రోహిత్ శర్మ రిటైర్ అయితే, పరిస్థితి ఏంటని పెద్ద ప్రశ్న తలెత్తవచ్చు. ఇటీవల శుభ్‌మాన్ గిల్‌ను భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. గిల్ పేరుతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్ పేర్లు వినిపించగా.. చివరికి హెడ్ కోచ్ గౌతం గంభీర్, సెలెక్టర్లు గిల్ వైపు మొగ్గుచూపారు. రోహిత్ శర్మ తర్వాత, వన్డేల్లో భారత జట్టు కెప్టెన్ రేసులో ఐదుగురు ఆటగాళ్ల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారు గిల్, హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్. అయతే రాహుల్ కు పగ్గాలు ఇచ్చే అవకాశం తక్కువే. పాండ్యా తరచు గాయాలపాలవుతుంటాడు. గిల్, అయ్యర్, పంత్ మధ్య వన్డే కెప్టెన్సీ కోసం పోటీ ఎదురవుతుంది. టెస్టులకు ఎలాగూ కెప్టెన్ చేశారు కనుక శుభ్‌మన్ గిల్ వన్డేల్లోనూ సారథ్య బాధ్యతలు అందుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయి. రిషబ్ పంత్, అయ్యర్‌ల నుంచి గిల్‌కు పోటీ ఎదురవ్వొచ్చు. ఒక్కో ఫార్మాట్ కు ఒక్కో కెప్టెన్ బదులుగా రోహిత్ ఉన్న సమయంలోనే కెప్టెన్సీ పగ్గాలు మరో ప్లేయర్‌కు దక్కడాన్ని కొట్టిపారేయలేం. వన్డేల్లో కెప్టెన్‌గా రేసులో అయ్యర్ పేరు కచ్చితంగా ఉంటుంది. ఐపీఎల్ గత 4 ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్‌గా తానేంటో నిరూపించుకున్నాడు. బ్యాటర్‌గానూ సత్తా చాటుతున్నాడు. దేశవాలీలోనూ మ్యాచ్‌లాడి మరింత రాటుదేలాడు. గిల్, అయ్యర్‌లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తారోనని క్రికెట్ ప్రేమికులు అప్పుడే డిస్కషన్ మొదలుపెట్టారు. భారత జట్టుకు ప్రస్తుతం 3 ఫార్మాట్లలో ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు ఉన్నారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్టుల్లో కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో భారత జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ శర్మ వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకు ఆడతాడని అతడి సన్నిహితులు చెబుతున్నారు. కానీ కెప్టెన్‌గా హిట్ మ్యాన్‌నే కొనసాగిస్తారని ఎవరూ గ్యారంటీ ఇవ్వలేరు.

## అనికేత్ వర్మ అద్భుత ప్రదర్శన

ఐపీఎల్ 2025వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ (జట్టు కావ్య మారన్ సారథ్యంలో కొనుగోలు చేసిన యువ ఆటగాడు అనికేత్ వర్మ, మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్ 2025లో తన సత్తా చాటాడు. అయితే, అతని అద్భుతమైన బ్యాటింగ్‌కు వానదేవుడు అడ్డు తగిలాడు. పుణెలో జరుగుతున్న 2025లో ఈ సంఘటన జరిగింది. అనికేత్ వర్మ కేవలం 39 బంతుల్లోనే 91 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి, తాను ఎందుకు ఇంతటి చర్చనీయాంశంగా మారాడో నిరూపించాడు. ఈ ఇన్నింగ్స్‌లో అనికేత్ 7 బౌండరీలు, 7 భారీ సిక్సర్లు బాది, మైదానం నలుమూలలా పరుగులు పిండుకున్నాడు. అతని బ్యాటింగ్ దూకుడు చూస్తుంటే, సులభంగా సెంచరీ సాధించేలా కనిపించాడు.
అనికేత్ వర్మ అద్భుతమైన బ్యాటింగ్‌తో అతని జట్టు భారీ స్కోరు దిశగా పయనిస్తున్న సమయంలో, వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. అనికేత్ శతకాన్ని మిస్ చేసుకోవడం, అతని అభిమానులతో పాటు క్రికెట్ ప్రేమికులందరికీ నిరాశను కలిగించింది.
అయినప్పటికీ, అతని ఈ మెరుపు ఇన్నింగ్స్ అతని ప్రతిభను మరోసారి చాటి చెప్పింది.



## టెస్టు కెప్టెన్సీని నేనే వద్దనుకున్నా

### స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా

టీమ్ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ టెస్టులకు గుడ్ బై చెప్పడంతో జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రానే కెప్టెన్ అవుతాడని అందరూ భావించారు. అప్పటికే రోహిత్‌కు డిప్యూటీగా ఉన్న బుమ్రాకు సెలక్టర్లు కెప్టెన్‌గా ప్రమోషన్ ఇవ్వడం పక్కా అనుకున్నారు. కానీ, యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ వైపు మొగ్గు చూపిన సెలక్షన్ కమిటీ అతడికి జట్టు పగ్గాలు అప్పగించింది. దీంతో సీనియర్ బుమ్రాను కాకుండా గిల్‌కు నాయకత్వ బాధ్యతలు ఇవ్వడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. దీనిపై బుమ్రా తాజాగా స్పందించాడు. టెస్టు కెప్టెన్సీని తానే వద్దనుకున్నట్లు బుమ్రా తెలిపాడు. ఈ విషయాన్ని బీసీసీఐకు ఐపీఎల్ సమయంలోనే చెప్పినట్లు పేర్కొన్నాడు. రీసెంట్‌గా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తీక్‌తో ఓ టీవీ కార్యక్రమంలో బుమ్రా మాట్లాడాడు. ఈ సందర్భంగా తాను టెస్టు కెప్టెన్సీని తిరస్కరించడానికి కారణాలు చెప్పాడు. వర్క్ లోడ్ కారణంగానే కెప్టెన్సీ వద్దనుకున్నానని చెప్పాడు. నాయకత్వం కన్నా బౌలింగ్‌కే ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నట్లు వివరించాడు.
'నా నిర్ణయం వెనుక పెద్ద పెద్ద కథలు లేవు. కాంట్రవర్సీలు కూడా లేవు. ఐపీఎల్ సమయంలో రోహిత్, విరాట్ రిటైర్ కాకముందే నేను బీసీసీఐతో మాట్లాడాను. ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల సిరీస్‌లో నా వర్క్‌లోడ్ గురించి చర్చించా.
నా వెన్ను పరిస్థితి గురించి సంబంధిత వ్యక్తులతోనూ మాట్లాడాను. సర్జన్‌ను కూడా సంప్రదించాను. వర్క్‌లోడ్ విషయంలో ఎంత తెలివిగా ఉండాలో వాళ్లెప్పుడూ చెబుతుంటారు. వాళ్లతో చర్చించిన అనంతరం కొంచెం తెలివిగా ఉండాలని నిర్ణయించుకున్నా. ఆ తర్వాత బీసీసీఐతో మాట్లాడా. కెప్టెన్సీ రేస్‌లో నన్ను పరిగణనలోకి తీసుకోవద్దని చెప్పేశా"బీసీసీఐ నాకు కెప్టెన్సీని బాధ్యతలు ఇవ్వాలని భావించింది. కానీ నేనే వద్దన్నాను. ఎందుకంటే, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లకు ఒకరు, రెండు మ్యాచ్‌లకు ఇంకొకరు కెప్టెన్‌గా ఉండడం కరెక్ట్ కాదు. నేను జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తా. కెప్టెన్‌గానే కాదు. ఆటగాడిగా కూడా జట్టుకు ఎంతో చేయగలను. కెప్టెన్సీ ఒక హోదా. కెప్టెన్సీ గొప్ప గౌరవం. బాగా కష్టపడడం వల్లే నాకు ఆ అవకాశం వచ్చింది. నేను ప్లేయర్‌గా జట్టుకు ఎక్కువ సేవ చేయాలనుకుంటున్నా. అది బీసీసీఐ కూడా చెప్పా' అని బుమ్రా వివరించాడు.టెస్టుల్లో బుమ్రా ఇప్పటికి మూడు మ్యాచ్‌ల్లో జట్టను నడిపించాడు. 2022లో ఇంగ్లాండ్‌పై మ్యాచ్‌లో తొలిసారి కెప్టెన్సీ వహించాడు. మూడు మ్యాచ్‌ల్లో 1 టెస్టులో టీమ్ఇండియా నెగ్గింది. మరో రెండింట్లో ఓడింది.



## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' భారీ సెట్‌లో ఇంటెన్స్ & ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ట్రైన్ యాక్షన్ బ్లాక్ షూటింగ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో



ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే చిత్రం యూనిట్, విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్లో కీలక సన్నివేశాలతో పాటు ఓ భారీ యాక్షన్ బ్లాక్‌ను పూర్తి చేసింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మ్యాసీవ్ సెట్లో భారత సినిమా చరిత్రలో ఎన్నడూ లేనంత అద్భుతమైన యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ జరుగుతోంది.

ఇది ఇండియన్ యాక్షన్ సినిమాల ప్రమాణాలను పెంచేలా ఉన్న హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో రూపొందిస్తున్న ట్రైన్ ఎపిసోడ్. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా అద్భుతంగా సెట్స్ ని డిజైన్ చేశారు. ఈ ట్రైన్ స్టంట్ కోసం రూపొందించిన సెట్స్ కన్నులకు పండుగగా ఉండబోతున్నాయి. ఈ ఎపిసోడ్‌లో రామ్ చరణ్ తన కెరీర్‌లోనే అత్యంత రిస్కీ స్టంట్స్ చేస్తున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్ షూటింగ్ ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగనుంది.

పుష్ప 2 వంటి చిత్రాల్లో తన వర్కింగ్ స్టయిల్ తో ఆకట్టుకున్న నబాకాంత్ మాస్టర్ ఈ యాక్షన్ సీక్వెన్స్ కు కొరియోగ్రఫీ వహిస్తున్నారు. పెద్ది ఐకానిక్ క్రికెట్ షాట్ కి ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం పలు హై-ప్రొఫైల్ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న ఆయన, ఈ చిత్రంలోనే అత్యంత భారీగా రూపుదిద్దుకున్న యాక్షన్ ఎపిసోడ్‌ను తెరకెక్కిస్తున్నారు.ఈ మైండ్-బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేంద్రు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు.చిత్రానికి స్టార్ డివోపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటర్. వినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ చేశారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# కుబేర లాంటి కథ చెప్పడం చాలా ఆనందంగా అనిపించింది

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర', పీపీ డమ్ డమ్ సాంగ్స్ చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి SVCLLPపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ శేఖర్ కమ్ముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**కుబేర తీయడానికి మోటివేషన్ ఏమిటి?**

-మోటివేషన్ అంటూ ఏం లేదు కానీ ఇది ఒక ఇంట్రెస్టింగ్ లైన్ అనిపించింది. ఒక సూపర్ రిచ్ ప్రపంచం, ఇంకొకటి అట్టడుగున ఉండే ప్రపంచం.. బిలినియర్ వర్సెస్ బెగ్గర్.. అది ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. నిజానికి ఇది కథగా చెప్పడం చాలా కష్టం. చాలా పెద్ద పాయింట్. అది మెల్లగా ఇవాల్వ్ అయిన ఒక ఎమోషనల్ థ్రిల్లర్ తయారయింది. అక్కడ నుంచి డెవలప్ చేయడం జరిగింది.

-తనకి ఏమీ వద్దు అనుకునే ఒక బెగ్గర్.. తనకి ప్రపంచంలో అన్నీ కావాలనుకునే ఒక బిలినియర్.. వారి మధ్య కాన్ఫ్లిక్ట్ ఉంటే ఎలా ఉంటుందనేది చాలా ఇంట్రెస్టింగ్.

- ఈమధ్యకాలంలో చాలా సినిమాలు కథలు వస్తున్నాయి కానీ ఇలాంటి ఒక కథ నేను చెప్పినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి కథ డెఫినెట్ గా చెప్పబడాలి. ఈ కథ అవేర్నెస్ ని తీసుకొస్తుంది. మంచి థ్రిల్లింగ్ పాయింట్.

-సినిమాని తెలుగు తమిళ్ రెండు భాషల్లో షూట్ చేశాం. కథపరంగా ఎలాంటి మార్పు ఉండదు కానీ లెంత్ లో ఒక నిమిషం తేడా వుంటుంది. లిప్ సింక్ పరంగా ప్రతిది విడివిడిగా తీశాం. టెక్నికల్ గా రెండు సినిమాలు తీసినట్లే. అందుకే కొంచెం టైం పట్టింది.

**ఈ కథకు నాగర్జున గారే కావాలి మీరు పట్టుపట్టారని తెలిసింది?**

- కొన్ని షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ నాగార్జున గారు చేస్తే బాగుంటుంది. ఈ క్యారెక్టర్ కి ఆయన పర్ఫెక్ట్ యాప్ట్. ఆయనని స్క్రీన్ మీద చూసినప్పుడు ఒక వావ్ ఫ్యాక్టర్ ఉంటుంది. అయితే ఇందులో ఆయన్ని ఒక వేరే విధమైన యాక్టింగ్, మేనేజర్స్ తో క్యారెక్టర్ కి తగ్గట్టుగా చూపించడం జరిగింది.

-నాగార్జున గారు మనం, ఊపిరి ఇలా చాలా చిత్రాల్లో డిఫరెంట్ వేరియేషన్ ఉన్న క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఈ సినిమాలో కూడా ఆయన చాలా కొత్తగా కనిపిస్తారు. ఈ క్యారెక్టర్ లోకి ఆయన అద్భుతంగా ఇమిడిపోయారు.

-రష్మిక కూడా అందర్నీ సర్ప్రైజ్ చేస్తుంది. తనకి మంచి అవకాశం వస్తే నెక్స్ట్ లెవెల్ లో నటించే హీరోయిన్ తను.

**కుబేర పాత్ర కోసం ధనుష్ గారిని ఎంపిక చేయడానికి కారణం?**

-ఈ క్యారెక్టర్ ని ఆయన తప్పితే ఎవరూ చేయలేరు. సినిమా చూసిన తర్వాత ఆడియన్స్ కూడా ఇదే మాట చెబుతారు. అంతా అద్భుతంగా పెర్ఫాం చేశారు. అవుట్ స్టాండింగ్ పర్ఫామెన్స్ అనేది చిన్న మాట. ఆ క్యారెక్టర్ లో ఇంకా ఎవరిని ఊహించలేరు. ఆయన సినిమా పూర్తి అయ్యేవరకూ ఆ క్యారెక్టర్ లోనే ఉంటారు. ఏదైనా సింగిల్ టేక్ లో చేసేస్తారు.

**కుబేర కూడా మీ మార్క్ లోనే ఉంటుందా?**

-నిజానికి నా మీద ఒక మార్క్ పడింది కానీ నేను ఒక మార్కు కోసం ఎప్పుడూ సినిమాలు చేయలేదు. కథకు ఏం కావాలో అదే చేశాను. అయితే ఎక్కువగా బ్లాక్ బస్టర్ ఆయన సినిమాలు మ్యూజికల్ హిట్స్, లవ్ స్టోరీలు ఉంటాయి కాబట్టి అలా ఒక ముద్ర వచ్చింది.

-లీడర్ సినిమా చాలా హానెస్ట్ గా చెప్పిన కథ. అందులో లవ్ స్టోరీ పెట్టాలి మంచి పాటలు పెట్టాలని అనుకోలేదు. హ్యాపీ డేస్ లో కూడా అంతే. కాలేజ్ స్టోరీ అంటే కాల్ స్టోరీ లాగే ట్రీట్ చేయడం జరిగింది. అందుకే మీకు నచ్చింది. కుబేర కూడా అంతే. ఈ కథకు కావలసింది



చేశాను. మార్క్ అనేది కథ ప్రకారం ఉంటుంది. అయితే ఇలాంటి కథని ఇలా చేశారా అనే వావ్ ఫ్యాక్టర్ కుబేర చూసినప్పుడు ఆడియన్స్ లో ఉంటుంది. అందుకే ముందుగానే ఈ కంటెంట్ ఏంటనేది ట్రైలర్ టీజర్ లో క్లియర్ గా చెప్పాము. రిచ్, పూర్ మధ్య జరిగే కథని ముందుగానే ఎస్టాబ్లిష్ చేశాం.

-ఇది ఒక డిఫరెంట్ సినిమా. నేను ఏ సినిమా తీసిన హానెస్ట్ గానే చేస్తాను. అది ఈ సినిమాలో పదింతలు కనిపిస్తుంది.

**ఇలాంటి ఒక ఇదియాలజీ ఎవరినైనా నొప్పించేలా ఉంటుందా?**

-లేదండి. ఇది ఐడియాలాజికల్ బాటిల్ ఉండే సినిమా కాదు. అయితే సినిమా చూస్తున్నప్పుడు ఇలాంటి ఒక రెండు ప్రపంచాలు ఉన్నాయనే అవేర్నెస్ వస్తుంది.

**దేవిశ్రీప్రసాద్ మ్యూజిక్ గురించి ?**

-దేవిశ్రీ ప్రసాద్ గారితో జర్నీ సూపర్ గా ఉంది. కమర్షియల్ గా ఆయన కింగ్. కుబేర కి అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. హై ఇచ్చే చాలా మూమెంట్స్ వున్నాయి. మ్యూజిక్ చాలా గొప్ప ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**ఇది మీ కెరీర్ లో భారీ బడ్జెట్ సినిమా కదా ..నిర్మాతలు సపోర్టు గురించి?**

-ఇంత పెద్ద స్టార్ కాస్ట్, పెద్ద బడ్జెట్ నిర్మాతల వల్లే సాధ్యమైంది. నేను ఏమి అడిగినా అది కాదనకుండా ఇచ్చారు. చాలా అద్భుతంగా సపోర్ట్ చేశారు.

**సినిమాలో నాగార్జున గారు ధనుష్ గారి క్యారెక్టర్స్ ఎలా ట్రావెల్ చేస్తాయి?**

అది మీరు సినిమాలోనే చూడాలి.(నవ్వుతూ) చాలా బ్యూటిఫుల్ గా వుంటుంది.

**జిమ్ షర్ప్ గురించి?**

-ఆయన నన్ను చాలా సర్ప్రైజ్ చేశారు. ఎంత పెద్ద డైలాగ్ అయినా నేర్చుకునేవారు. చాలా పర్ఫెక్ట్ గా ఒక లైన్ మిస్ కాకుండా చెప్పేవారు. ఈ సినిమా తర్వాత ఆయనకి మరిన్ని అవకాశాలు ఇక్కడ వస్తాయి.

**ఈ సినిమా ప్రాసెస్ లో ఛాలెంజింగ్ అనిపించింది ఏమిటి ?**

-ముంబై షూట్ చాలా డిఫికల్ట్., అక్కడ పర్మిషన్స్ రావు. చాలా కండిషన్స్ ఉంటాయి. ముంబై వాళ్లే వేరే చోట షూట్ చేసుకుంటున్నారు. అలాంటి పరిస్థితుల్లో అక్కడ షూట్ చేయడం అనేది చాలా చాలెంజింగ్ గా అనిపించింది.

**ముంబై బ్యాక్ డ్రాప్ తీసుకోవడానికి కారణం ఏమిటి?**

-ఈ కథే ముంబై బ్యాక్ డ్రాప్ కోరుకున్నది. కథపరంగా ముంబై తప్పనిసరి.

**ఈ 25 ఇయర్స్ జర్నీ చూసుకున్నప్పుడు ఎలా అనిపిస్తుంది?**

-ఎక్కడో ఒక చిన్న ఇంట్లో ఫస్ట్ సినిమా తీశాను. ఇప్పుడు ఇంత పెద్ద సినిమా చేశాను. ఈ జర్నీ అంత చూసుకున్నప్పుడు ఎమోషనల్ గా అనిపిస్తుంది. ప్రేక్షకులు చాలా ప్రేమని ఇచ్చారు. ఎప్పుడు నాపై ఒక నమ్మకాన్ని ఉంచారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకున్నాను. అది చాలా ఆనందాన్ని ఇచ్చే విషయం. నా సినిమాల్ని అప్రిషియేట్ చేసి ఆడియన్స్ నాకు ఒక స్థాయిని ఇచ్చారు. అంతకంటే నేను ఏం కోరుకోను.

**కుబేర కి పార్ట్ 2 ఉంటుందా?**

లేదండి. ఇక్కడితో అయిపోతుంది. నేను ఒక్కటి తీసినప్పటికే సరిపోతుంది(నవ్వుతూ)

లీడర్ కి సీక్వెల్ ఉంటుందా?
అది నేను ఆలోచిస్తూ ఉంటాను. కథ నాకు క్లారిటీ ఉంది. కానీ లీడర్ తీసినప్పటికీ ఇప్పటికీ పరిస్థితులన్నీ చాలా మారిపోయాయి. దేశం, ప్రజల్లో చాలా మార్పులు వచ్చేసాయి. థింకింగ్ మారిపోయింది. దాన్ని సరిగ్గా పట్టుకోవాలి

**నెక్స్ట్ కూడా పాన్ ఇండియా సినిమా చేయబోతున్నారా?**

-అలా ఏం లేదండి. ఈ సినిమా కూడా పాన్ ఇండియా చేయాలి అని చేసింది కాదు. కథలోన ఒరిజినల్ గా ట్రూ పాన్ ఇండియా ఎక్స్పీరియన్స్ ఉంది. దేశం మొత్తం రిలేట్ అయ్యే కథ ఇది. నిజానికి పాన్ ఇండియా సినిమా చేయడం చాలా కష్టం. పాటలు డబ్బింగ్ లిరిక్స్ ఇవన్నీ చూసుకోవడం సామాన్యమైన విషయం కాదు.

**నాని గారితో మీరు ఒక సినిమా అనుకున్నారని విన్నాం ?**

-షాలిడ్ గా అనుకోలేదు. దానికి కొంచెం టైం పడుతుంది. ఇంకా వర్క్ చేయాలి

# 8 వసంతాలు' విజువల్ గా అదిరిపోయింది

## ఎమోషన్ అందరికీ కనెక్ట్ అవుతుంది

## ప్రీరిలీజ్ ఈవెంట్ లో మైత్రి మూవీ మేకర్స్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై. రవిశంకర్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమౌతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీర ియన్స్ ఇవ్వబోతోంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో డైరెక్టర్ ఫణీంద్ర నర్సెట్టి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. మైత్రి మూవీ మేకర్స్ నవీన్ గారు, రవి గారు చాలా అద్భుతమైన వ్యక్తులు. చిన్న సినిమా పెద్ద సినిమాని కాదు... మంచి సినిమానా కాదా అనేది చూస్తారు. ఒక మంచి సినిమా వస్తే చేస్తారనే దానికి నేనే నిదర్శనం. మనిషిని మనిషిగా చూడటం చాలా కష్టం. మైత్రి మూవీ మేకర్స్ మనిషిని మనిషి లాగా చూస్తారు. అందుకే ఇండియాలో బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ గా వున్నారు. ఈ సినిమాతో ఒక మంచి నిర్మించారనే పేరు వారికి వస్తుందని ఖచ్చితంగా చెప్పగలను. చాలామంది కొత్తవారికి ఉనికిని ఇచ్చారు. ఇది డబ్బు కంటే చాలా గొప్ప విషయం. ఈ సందర్భంగా మా టీం తరపున వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మంచి కథ ఉంటే మైత్రిలోకి ఎలాగోలా రావచ్చు. సినిమాకి పని చేసిన నటీనటులకు టెక్నీషియన్స్ కి అందరికీ పేరుపేరు నా ధన్యవాదాలు. అనంతిక ఈ సినిమా చేయడానికి డబ్బు కూడా అక్కర్లేదని చెప్పింది. టాలెంట్ కంటే ఇలాంటి పాషన్ ఉండడం చాలా గొప్ప విషయం. ఒక 17 ఏళ్ల అమ్మాయికి డబ్బు సంపాదించుకోవడం తెలుసు, వద్దు అనుకోవడం తెలుసు. ఇది చాలా గొప్ప విషయం. తను చాలా గొప్ప పెర్ఫార్మర్ అవుతుంది. శుద్ధి అయోధ్య పాత్రలో అద్భుతంగా నటించింది. ఈ సినిమా ఓపెన్ సీక్వెన్స్ మిస్ అవ్వొద్దు. సినిమా అంతా రివర్స్ లో వెళ్తుంది. అందుకే ఓపెనింగ్ సీక్వెన్స్ ఎవరు మిస్ అవ్వద్దు అని కోరుతున్నాను. చాలా మంది కమర్షియల్ సినిమా తీయొచ్చు కదా అంటున్నారు. పెన్ ఓ పదినిమిషాలు పక్కన పెట్టి ఈ ప్రేమ, మనసుకు సంబంధించిన విషయాలు ఎందుకని ఆలోచిస్తే ఎలా ఉంటుందో వారణాసి లో ఫైట్ చూస్తారు. ఇంత బలంగా చెప్పడానికి కారణం ఆలోచన, టీం వర్క్. కమర్షియల్ సినిమా తీయలేక కాదు తీయాలని లేక. నాకు ఆడియన్స్ పై ఎప్పుడూ నమ్మకం వుంది. తప్పకుండా ఈ ప్రయత్నాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారు. సినిమా చూసిన తర్వాత ప్రేమ తత్వం బోధపడుతుంది. ప్రేక్షకుడిగా థియేటర్ కి వెళ్ళిన ప్రేక్షకులు ప్రేమికులిగా తిరిగివస్తారు. జూన్ 20న తప్పకుండా సినిమా థియేటర్స్ లో చూడాలని కోరుతున్నాను'అన్నారు

హీరోయిన్ అనంతిక మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అయోధ్య లాంటి గొప్ప పాత్రలో నన్ను నమ్మిన ఫణింద్ర గారికి ధన్యవాదాలు. ఇప్పటివరకు నాలుగైదు సినిమాలు చేశాను. కానీ ఇలాంటి ఎక్స్పీరియన్స్ నా జీవితంలో ఎప్పుడూ లేదు. ఇదంతా ఒక డ్రీమ్ లాగా ఉంది. శుద్ధి లాంటి స్ట్రాంగ్ క్యారెక్టర్ చేస్తానని అని ఎప్పుడూ అనుకోలేదు. ఫణి గారి వల్లే సాధ్యమైయింది. యాక్షన్ ఎమోషన్ లవ్ అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమా ఇది. ఇలాంటి రోల్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. అయోధ్య పాత్రకు చాలా డీప్ గా కనెక్ట్ అయ్యాను. ఆడియన్స్ కూడా అలా డీప్ గా కనెక్ట్ అవుతారని నమ్ముతున్నాను. చాలా స్పెషల్ మూవీ ఇది. మైత్రి లాంటి బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ లో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఎంతోమంది హీరోయిన్స్ ఉన్నప్పటికీ ఈ క్యారెక్టర్ లో నన్ను బిలీవ్ చేసిన మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్యూ. మీ జర్నీలో చాలా సపోర్ట్ చేశారు. విశ్వ గారు చాలా విజువల్స్ ఇచ్చారు. ప్రతి ఫ్రేం ఒక పెయింటింగ్ లాగా ఉంటుంది. ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది. జూన్ 20న తప్పకుండా అందరూ వెళ్లి థియేటర్స్ లో సినిమా చూడండి'అన్నారు.

యాక్టర్ రవితేజ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది మొదటి ఈవెంట్. మొదటి సినిమా. మా గ్రాండ్ ఫాదర్ దుగ్గిరాల సోమేశ్వరరావు గారు తెలుగు నాటక రంగంలో దిగ్గజం. ఇటీవల కాలం చేశారు. ఇందులో నా పెర్ఫార్మెన్స్ ఆయనకి అంకితం. నా ప్రయాణంలో ఎంతగానో సపోర్ట్ చేసిన అందరికీ ధన్యవాదాలు. మైత్రీ మూవీ మేకర్స్ మేమంతా కొత్త వాళ్ళం అయిన స్టార్స్ ని ఎలా చుసుకుంటారో అలానే చూసుకున్నారు. డైరెక్టర్ ఫణికి జీవితాంతం రుణపడి ఉంటాను. ఆనంతిక అద్భుతంగా నటించింది. ఆమె నుంచి చాలా విషయాలు నేర్చుకున్నా. ఫణీంద్ర గారి దర్శకత్వంలోనే మధురమనే ఒక షార్ట్ ఫిలిం నటించాను. దానికి నాకు చాలా గుర్తుకు వచ్చింది. ఇందులో సంజయ్ అనే అద్భుతమైన పాత్ర నమ్మి ఈ పాత్ర ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆ నమ్మకాన్ని ఎలా అయినా నిలబెట్టుకోవాలని ప్రాణం పెట్టి పనిచేశాను. జూన్ 20న అందరూ థియేటర్స్ లో సినిమా చూడాలి'అన్నారు

. యాక్టర్ హను రెడ్డి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీ మేకర్స్ లో వర్క్ చేయడం ఆనందంగా వుంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ ఫణి గారికి ధన్యవాదాలు. చాలా సపోర్ట్ చేశారు. డీవోపీ చాలా అందంగా చూపించారు. చాలా స్పెషల్ మూవీ ఇది. మా యూనిట్ అందరికీ పేరుపేరునా థాంక్ యూ. తప్పకుండా ఈ సినిమాని థియేటర్ లోనే చూడండి'అన్నారు

యాక్టర్ కన్నా పసునూరి మాట్లాడుతూ.. ఈ సినిమాలో చాలా రిలేటబుల్ రోల్ చేశాను. క్యారెక్టర్ నాకు చాలా పర్సనల్ గా కనెక్ట్ అయింది. ఈ కథ చదువుతున్నప్పుడే నాకు కళ్ళలో నీళ్లు తిరిగాయి. అంత మంచి రోల్ ఇచ్చిన డైరెక్టర్ గారికి ధన్యవాదాలు. ఈ అవకాశం ఇచ్చిన మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్యూ. చాలా అద్భుతమైనటువంటి టీం తో ఈ సినిమా చేశాం. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు'తెలిపారు.

ప్రొడ్యూసర్ రవిశంకర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాకి అనంతిక, ఫణి బిగ్గెస్ట్ పిల్లర్స్. రవి హను కుడా ఎక్స్ట్రార్డినరీగా నటించారు. విజువల్ గా అదిరిపోయింది. చాలా ఎమోషనల్ కంటెంట్ చెప్పాడు ఫణి. ఈ ప్రయత్నం డెఫినెట్ గా సక్సెస్ అవుతుందని అందరం ఆశిస్తున్నాను. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు . చాలామంది కొత్తవాళ్లు ఉన్నారు. వాళ్ళందరికీ బ్రైట్ ఫ్యూచర్ ఉండాలి అని కోరుకుంటున్నాను. అనంతిక ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసింది. క్లాసికల్ డాన్స్ మార్సల్ట్స్ రెండు వచ్చిన అమ్మాయి కావాలని ఇండియా మొత్తం వెతికితే ఒక్క అమ్మాయి దొరికింది.. తనే అనంతిక. ఈ సినిమా ఒక అమ్మాయి జర్నీ. ఒక అమ్మాయి జీవితమే 8 వసంతాల. సినిమా కాశ్మీర్ ఊటీ వారణాసి ఆగ్రా ఇలా బ్యూటిఫుల్ లొకేషన్స్ లో తీయడం జరిగింది. జూన్ 20న మీ ముందుకు వస్తోంది. మీ అందరికీ నచ్చుతుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాం'అన్నారు.

ప్రొడ్యూసర్ నవీన్ యెర్నేని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది చాలా డిఫరెంట్ మూవీ. కథ బాగా నచ్చి మేము చేసిన ప్రయత్నం. అందరికీ నచ్చుతుందని నమ్మకం వుంది. చాలా కొత్త టాలెంట్ ఇందులో వర్క్ చేశారు. వాళ్ళందరి కోసం ఈ పెద్ద విజయం సాధించాలి. అందరూ థియేటర్స్ లో సినిమా చూడాలని కోరుతున్నాను'అన్నారు

లిరిక్ రైటర్ వనమాలి మాట్లాడుతూ.. ఈ రోజుల్లో కవిత్వం అంటరాని భాషగా మారిపోయింది. దాన్ని ఒక పరిమళంలా తన మనసుని అంటించుకున్నాడు ఫణి. కాబట్టి అతనికి మనం థాంక్స్ చెప్పాలి.

పుష్ప లాంటి మాస్ సినిమా తీసిన నిర్మాతలు ఇలాంటి సినిమా చేయడం విశేషం. ఎంతో గ్రేట్ టేస్ట్ ఉంటే గానీ ఇలాంటి సినిమాలు చేయలేం. డైరెక్ట్ ఫణి చాలా బరువైన మాటలు రాశారు. మనసును కదిలించేలా ఉంటాయి. ఈ సినిమా అమ్మాయిలు చూస్తే అనంతిక లాగా ఉండాలి అనుకుంటారు. అబ్బాయిలు చుస్తే అలాంటి వ్యక్తిత్వం వున్న అమ్మాయితో జీవితం గడపాలని అనుకుంటారు'అన్నారు

డైరెక్టర్ నీరజ కోన మాట్లాడుతూ.. మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్యూ. ఈ వేడుకలో భాగం కావడం చాలా ఆనందంగా వుంది. కంటెంట్ చాలా క్యురియాసిటీ పెంచుతోంది. డైరెక్టర్ ఫణి గారు చాలా పాషన్ తో సినిమా తీస్తారు. ఈ ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నాను. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్'అన్నారు

డైరెక్టర్ నందిని రెడ్డి మాట్లాడుతూ.. మైత్రీ మూవీ మేకర్స్ 100 కోట్లు సినిమా చేసినా పది కోట్ల బడ్జెట్ అయినా అంతే పాషన్ తో సినిమా తీస్తారు. అంత పెద్ద బ్యానర్ 8 వసంతాలు లాంటి యూనిక్ కథలకి ప్లాట్ఫామ్ అవడం అనేది ఆనందంగా ఉంది. ఇది చాలా బ్యూటిఫుల్ లవ్ స్టోరీ అనిపిస్తుంది. హేషం చాలా బ్యూటిఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. డైరెక్టర్ గారు చాలా పాషన్ తో ఈ సినిమా తీశారు అని అర్థమవుతుంది. ఆడియన్స్ కూడా ఆ పాషన్ ఫీల్ అవుతారు . అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్'అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ హేషం అబ్దుల్ మాట్లాడుతూ.. డైరెక్టర్ ఫణి గారు మాస్టర్ క్రాఫ్ట్ మ్యాన్. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఫీలింగ్. నన్ను తెలుగు ఇండస్ట్రీకి పరిచయం చేసిన మైత్రీ మూవీ మేకర్స్ కి థాంక్యూ . వారు సినిమాని చాలా లవ్ చేస్తారు. ఈ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. అందరూ థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను. తప్పకుండా అందరికీ నచ్చుతుంది'అన్నారు

ఎడిటర్ శశాంక్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ముందుగా డైరెక్టర్ ఫణికి థాంక్స్ చెప్పాలి. ఈ అవకాశం ఇచ్చినందుకు మైత్రి మూవీ మేకర్స్ కి థాంక్ యూ. చాలా సపోర్ట్ చేశారు. ఫ్రీడమ్ ఇచ్చారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు.

డిఓపి విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు చేసిన సినిమాల్లో 8 వసంతాలు మోస్ట్ మెమొరబుల్. నా ఫస్ట్ సినిమా ఫణి గారితోనే చేశాను .నాకు ఆయన మొదటి నుంచి ఒక గైడ్ లాగా ఉన్నారు. ఈ కథ విన్నప్పుడు ఛాలెంజింగ్ గా అనిపించింది. ఈ సినిమా విజువల్స్ వెనక డైరెక్టర్ గారి విజన్ ఉంది. మా ప్రొడ్యూసర్స్ చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమా గ్రేటెస్ట్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమా కోసం ఊటీ కన్యాకుమారి వారణాసి ఆగ్రా ఇలా ఐకానిక్ లొకేషన్స్ లో షూట్ చేశాం. సినిమా కోసం అందరూ అద్భుతంగా పనిచేశారు. ఈ సినిమా తప్పకుండా ఆడియన్స్ కి నచ్చుతుంది'అన్నారు. మూవీ యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.



## స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ, నీరజా కోన, టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ 'తెలుసు కదా' చివరి షెడ్యూల్ హైదరాబాద్ లో ప్రారంభం-సైమల్టేనియస్‌గా జరుగుతున్న డబ్బింగ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ రొమాంటిక్ డ్రామా 'తెలుసు కదా'తో అలరించబోతున్నారు. ఈ మూవీతో ప్రముఖ స్టైలిస్ట్ నీరజా కోన దర్శకురాలిగా డెబ్యు చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ సరసన రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు.ఈ మూవీ చివరి షూటింగ్ షెడ్యూల్ ఈ రోజు ప్రారంభమైంది.

ప్రస్తుతం హైదరాబాద్ లో ప్రత్యేకంగా నిర్మించిన సెట్ లో చివరి షెడ్యూల్ జరుగుతోంది. సిద్ధు జొన్నలగడ్డ, రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టిలపై కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. దీనితో సినిమా మొత్తం ప్రొడక్షన్ పూర్తవుతుంది. సైమల్టేనియస్‌గా సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులు కూడా జరుగుతున్నాయి. ఈ నెలలో ఈ సినిమా మొదటి పాటను విడుదల చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ ప్రారంభించాలని టీం ప్లాన్ చేస్తోంది. ఈ చిత్రానికి ఎస్. థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. తెలుసు కదా మనసు హత్తుకునే కథ. ఇది లవ్, పర్సనల్ గ్రోత్, రిలేషన్షిప్స్ మధ్య సాగుతుంది. అద్భుతమైన ఎమోషన్, హ్యూమర్ తో ప్రేక్షకులని అలరించబోతోంది.ఈ సినిమాలో సిద్ధు జొన్నలగడ్డ స్టైలిష్‌గా కనిపిస్తూ చాలా మెచ్యూర్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో వైవా హర్ష కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకి సినిమాటోగ్రఫీ జ్ఞాన శేఖర్ బాబా, నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, శీతల్ శర్మ కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. తెలుసు కదా సినిమా ఈ ఏడాది దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 17న విడుదల కావడానికి సిద్ధంగా ఉంది.



# మై హోమ్ అవతార రెసిడెంట్స్ సమక్షంలో సందడిగా "తమ్ముడు" మూవీ ఫస్ట్ లిరికల్ సాంగ్ 'భూ అంటూ భూతం..' రిలీజ్

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు మై హోమ్ అవతార్ రెసిడెంట్స్ సమక్షంలో "తమ్ముడు" సినిమా ఫస్ట్ సింగిల్ 'భూ అంటూ భూతం..' రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్ రాజు, హీరో నితిన్, నటి లయ, ఇతర టీమ్ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

లయ మాట్లాడుతూ - 'భూ అంటూ భూతం..' సాంగ్ రిలీజ్ మీ అందరి సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా ఉంది. చాలా గ్యాప్ తర్వాత నేను మళ్లీ తమ్ముడు చిత్రంతో టాలీవుడ్ కు వస్తున్నాను. ఈ పాటకు కొరియోగ్రాఫ్ చేసిన విజయ్ బిన్ని, కంపోజ్ చేసిన అజనీష్, సాంగ్ రాసిన సింహాచలం మన్నేలా బ్యూటిఫుల్ ఔట్ పుట్ ఇచ్చారు. ఈ పాటలోని హుక్ స్టెప్ కూడా మీ అందరికీ నచ్చుతుంది. ఇలాంటి మంచి పాటలో నటించడం హ్యాపీ



ఫీల్ కలిగించింది. 'భూ అంటూ భూతం..' సాంగ్ వీడియోస్ చేసి సోషల్ మీడియాలో నాకు ట్యాగ్ చేయండి. మీకు తప్పకుండా రిప్లై ఇస్తా. జూలై 4న తమ్ముడు చిత్రాన్ని థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేయండి. అన్నారు.

హీరో నితిన్ మాట్లాడుతూ - మై హోమ్ అవతార్ రెసిడెంట్స్ అందరి సందడి మధ్య ఈ రోజు మా 'భూ అంటూ భూతం..' సాంగ్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ పాటకు పిల్లలు వేసిన స్టెప్స్ చాలా బాగున్నాయి. వాళ్ల మదర్స్ కూడా బాగా డ్యాన్స్ చేశారు. ఈ కథ చెప్పినప్పుడే డైరెక్టర్ శ్రీరామ్, ప్రొడ్యూసర్ రాజు గారు తమ్ముడు అనే టైటిల్ బాగుంటుందని చెప్పారు. అలా ఈ టైటిల్ ఫిక్స్ చేశాం. ఈ సినిమా కోసం 70 నుంచి 80 రోజులు అడవిలో షూటింగ్ చేశాం. ఈ టైమ్ లో మా టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా కలిసిపోయాం. ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు యాక్షన్, ఎంటర్ టైన్ మెంట్ వంటి అన్ని అంశాలతో తమ్ముడు సినిమా జూలై 4న మీ ముందుకు రాబోతోంది. మా మూవీని హిట్ చేశాక మళ్లీ మీ దగ్గరికే వచ్చి సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంటాం. అన్నారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ - మా సంస్థలో సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత తమ్ముడు చిత్రాన్ని మీ ముందుకు తీసుకొస్తున్నాం. ఇప్పటిదాకా మా బ్యానర్ లో తండ్రీ కొడుకుల సెంటిమెంట్ తో బొమ్మరిల్లు, అన్నదమ్ముల కథతో సీతమ్మ వాకిట్లో..వంటి చిత్రాలు రూపొందాయి. ఫస్ట్ టైమ్ బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్ తో తమ్ముడు చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఈ సినిమా కోసం 80 రోజుల వరకు అడవిలో షూటింగ్ చేశారు. ఆ సీన్స్ అన్నీ స్క్రీన్ మీద కొత్త ఎక్సిపీరియన్స్ ఇస్తాయి. సినిమాలో ఏదో వావ్ ఎలిమెంట్ ఉంటే తప్ప మీరు థియేటర్స్ కు రారు అని తెలుసు. అందుకే ఈ సినిమాను ఎన్నో వావ్ మూవ్ మెంట్స్ తో రూపొందించాం. నేను మాట ఇస్తున్నా తమ్ముడు సినిమా మీ అందరికీ నచ్చుతుంది. మీకు బెస్ట్ ఔట్ పుట్ ఇచ్చేందుకు ఇప్పుడు కూడా దర్శకుడు శ్రీరామ్ వేణు వర్క్ చేస్తున్నాడు అందుకే ఈ ఈవెంట్ కు రాలేదు. సెకండాఫ్ లో 45 నుంచి 50 మినిట్స్ మరో కొత్త ప్రపంచంలోకి ప్రేక్షకులు వెళ్తారు. అలా మా డైరెక్టర్ డిజైన్ చేశాడు. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత ఫ్యామిలీస్, యూత్, మాస్, కిడ్స్ అందరూ కలిసి ఎంజాయ్ చేసేలా తమ్ముడు మూవీ ఉంటుంది. థియేటర్స్ నుంచి బయటకు వచ్చేప్పుడు ఒక మంచి సినిమా చూశామనే ఫీల్ కలుగుతుంది. నితిన్ మా సంస్థలో దిల్, శ్రీనివాస కళ్యాణం తర్వాత చేస్తున్న మూడో చిత్రమిది. నితిన్ హార్డ్ వర్క్ ఈ మూవీలో మరోసారి చూస్తారు. తమ్ముడు ట్రైలర్ వ్యూస్ జెన్యూన్ గా ఉండాలని చెప్పాను. మా ట్రైలర్ కు 40 లక్షల జెన్యూన్ వ్యూస్ వచ్చాయి. ఈ మెలొడీ సాంగ్ సినిమాలో మంచి మూవ్ మెంట్ లో వస్తుంది. ఇది కాకుండా మరో మూడు పాటలు కూడా మీరంతా ఎంజాయ్ చేస్తారు. జూలై 4న ఆడియెన్స్ నుంచి మా మూవీకి వావ్ రియాక్షన్ వస్తుందని ఆశిస్తున్నాం. తమ్ముడు మా బ్యానర్ కు వ్యాల్యూ పెంచే మరో సినిమా అవుతుంది. అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756